## వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తే.. ఆదోనిని జిల్లా చేస్తాం..!

**: ఆదోనినీ జిల్లా చేయ లేరా కూటమి ప్రభుత్వం..**

**ఆదోని క్రైమ్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :**

ఆదోని జిల్లా కావాలని కోరుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వైసిపి శ్రేణులు మండిపడ్డారు వైసిపి హాయంలో ఆదోని జిల్లా కాలేకపోయిందని కనీసం కూటమి ప్రభుత్వమైన ప్రజల డిమాండ్ ను నెరవేర్చి చిత్తశుద్ధిని చాటుకోవాలని హితువు పలికారు ఆదోని జిల్లా సాధించేందుకు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 37వ రోజుకు చేరాయి. దీక్షలకు మద్దతుగా వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, మాజీ



ఎంపీ బుట్టా రేణుక పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వైసిపి మంత్రాలయం నాయకులు ప్రదీప్ రెడ్డి వైసిపి రాష్ట్ర మహిళా నాయకురాలు శశికళ మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తనయుడు చంద్రశేఖర్ సంఘీభావం ప్రకటించి నిరాహార దీక్షలలో కూర్చున్నారు. వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రుద్ర గౌడ్, సురేంద్ర రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మహబూబ్బాషా వ్యాపారవేత్త లు హనుభాయ్, జామిల్ షెఫీ సంఘీభావం తెలిపారు. ఆదోని జిల్లా ఏర్పాటు అయ్యేంతవరకు జేఏసీకి అండగా ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో చంద్రకాంత్ రెడ్డి, న్యాయవాదులు జీవన్ సింగ్ ,తబ్రేజ్, నాగరాజ్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, కౌన్సిలర్లు వసీం ఇంతియాజ్ నాయకులు సన్నీ దేవా, నారాయణ, వెంకటేశ్వర రెడ్డి ఎర్రిస్వామి కౌన్సిలర్ లక్ష్మి జె ఏ సి నాయకులు రఘురామయ్య కృష్ణమూర్తి గౌడ్ అశోక్ నంద రెడ్డి దేవిశెట్టి ప్రకాష్ తదితరులు ఉన్నారు

## ఉప ఖజానా కార్యాలయంలో.. ఏసీబీ దాడులు..!

**: సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ నాయక్ అరెస్ట్**

**డోన్ రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :**

డోన్ పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయ లో సోమవారం ఏసీబీ డీఎస్పీ సోమన్న సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ నాయక్ ని రెడ్ హ్యాండ్ గా పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు వివరాల్లోకి వెళితే డోన్ మున్సిపాలిటీలో రెవిన్యూ అధికారిగా పనిచేసిన శ్యామ్ రాజ్ జూన్ నెలలో పదవి విరమణ పొందడం జరిగింది పెన్షన్ మంజూరు కావడంతో బెనిఫిట్స్ కోసం గత ఐదు నెలల నుండి తిప్పుకుంటున్నారని సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ నాయక్ 45000 లంచం డిమాండ్ చేయడంతో అందుకు 30 వేల రూపాయలు ఇస్తానని చెప్పి బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదిం చారు ఏసీబీ అధికారులు ప్రణాళికతో శ్యామ్ రాజుతో మాట్లాడి సోమవారం అమోంట్ అందజేసి సీనియర్ అసిస్టెంట్ కు ఈ అమోంట్ ఇవ్వండని చెప్పి శ్యాం రాజు ఇచ్చిన వెంటనే అక్కడే మాటు వేసిన ఏసీ బి అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకొని అదుపులకు తీసుకుని దీనిపైన లక్ష్మణ్ నాయక్ ఒక్కడేనా మరో అధికారైన ఉన్నారా అనే కోణంపై విచారణ చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు సిఐలు రాజా ప్రభాకర్ కృష్ణయ్య శ్రీనివాసులు పాల్గొన్నారు



## కరెంటోళ్ల.. జనబాట..!

**- విద్యుత్ సమస్యలపై సత్వర సేవలు..**

**- నేటి నుండి గ్రామాల్లో పర్యటించనున్న విద్యుత్ సిబ్బంది..**



**విద్యుత్ సమస్యలను తొలగించి సత్వరమే వినియోగదారులకు సేవలను అందించేందుకు గానూ ర్రాష ప్రభుత్వం ఇంధనశాఖ ఆధ్వర్యంలో 'కరెంటోళ్ల జనబాట' అనే కార్యక్రమానికి ఎపిఎస్పిడిసిఎల్ విద్యుత్ సంస్థ శ్రీకారం చుట్టింది.. ఇందులో భాగంగానేప్రత్యేక నోడల్ అధికారి ద్వారా వారంలో రెండు సార్లు ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఆ రోజు అంతా అదే గ్రామంలో విద్యుత్ మీటర్లు ఉన్న ప్రతి ఇంటింటికి సిబ్బంది తిరుగుతూ సమస్యలపై ఏకరవు పెట్టి అప్పటికప్పడే పరిష్కార మార్గం చూపెడుతారు..**

**కోసిగి, డిసెంబరు 22, ప్రభాతవార్త :**

విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీసంస్థ(ఎపిఎస్పిడిసిఎల్) మరో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది.. ఇప్పటికే డయల్ యువర్ ఏపిఎస్పీడీసీఎల్ సీఎండి వంటిప్రజా ప్రయోజనాత్మక కార్యక్రమాలను ప్రారంభించిన విద్యుత్ సంస్థ తాజాగా కరెంటోళ్ల జనబాట పేరిట వినియోగదారులకుమరింత చేరువయ్యే కార్యక్రమాన్ని అమలులోకి తీసుకొస్తుంది..ఇందులో భాగంగానే ఈ నెల 22న రాష్ట్ర ఇంధనశాఖ మంత్రిగొట్టిపాటి రవిశంకర్ ఈ కార్యక్రమాన్ని తిరుపతిలో లాంఛనంగా ప్రారంభించారు..

**గ్రామాల్లో పర్యటించనున్న సిబ్బంది:**

విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నేరుగా గ్రామాల్లో పర్యటిస్తూ వినియోగదారులతో మమేకమై, వారి సమస్యలను అక్కడి కక్కడే గుర్తించి పరిష్కారించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం..ఈ కార్యక్రమంలో భాగంగా వారంలో రెండు రోజులు అంటే మంగళవారం, శుక్రవారం విద్యుత్ శాఖలో కిందిస్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు నిర్దేశిత గ్రామాల్లో పర్యటిస్తారు..

ముఖ్యంగా 11 కేవీ లైన్లు, ఎల్టీ లైన్లు, వ్యవసాయ విద్యుత్ లైన్లులను పరిశీలించి, చెట్ల కొమ్మల తొలగింపు, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్థంబాల మార్పు, వేలాడే తీగల సరిచేత వంటి చర్యలు చేపడుతారు.. ఫలితంగా వినియోగదారులకు నాణ్యమైన నిరంతరాయంగా విద్యుత్ సరఫరా సాధ్యమవు తోంది.. అలాగే క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించడంతో పాటు విద్యుత్ చౌరాన్ని అరికట్టేందుకు కూడా ఈ కార్యక్రమం దోహదపడనుంది..

**నేడు కొల్మాన్పేటలో కరెంటోళ్ల జనబాట:**

కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోసిగి మండలంలోని కొల్మాన్పేట గ్రామంతో పాటు పొలాల్లో విద్యుత్ సిబ్బంది పర్యటించనున న్నట్లు కోసిగి ట్రాన్స్కో ఏఈ వీరేష్ తెలిపారు..కావున విద్యుత్ వినియోగదారులు అందరూ అన్ని రకాల విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాల్సిందిగా ఆయన గ్రామస్థులను కోరారు..

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**: కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు డిసెంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 84 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సిఐలు శివ శంకర్, రమేష్, విజయలక్ష్మి లు పాల్గొన్నారు.



## ఖాళీ స్థలం దొరికితే.. కబ్జా..!

**: పిజిఆర్లో ఫిర్యాదు- అడ్డుకున్న రెవెన్యూ అధికారులు**

**: భూ ఆక్రమణదారునిపై పోలీసుస్టేషన్లో ఫిర్యాదు**

**జూపాడుబంగ్లా, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

ఖాళీ స్థలం దొరికితే కబ్జా చేసేస్తున్నారు. పోరంబోకు స్థలాలు, వంకలు, వాగులు, చెరువులనూ వదలడం లేదు. చివరికి శ్మశానన వాటికలపైనా కన్నేశారు. అధికార టిడిపి నాయకుల పేరు చెప్పి యదేచ్ఛగా కబ్జా చేసేస్తున్నారు. రూ.లక్షల విలువైన బండి రస్తా పోరంబోకు భూమిని ఆక్రమించుకుని అమ్మకానికి పెట్టారు. జూపాడుబంగ్లా



మండలం పారుమంచాల గ్రామ పొలిమేరలోని పారుమంచాల రోడ్డుకు ఆనుకున్న వున్న సర్వేనెంబరు 278లోని .3.95 సెంట్ల భూమిని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సోమవారం జెసిబితో ముళ్లపొదలను తొలగించి భూమిని చదును చేసుకుంటున్నారని గ్రామానికి చెందిన సర్పంచ్ కుమారుడు దేవసాయం తహశీల్దార్ కార్యాలయంలో పిజిఆర్లో తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్కు ఫిర్యాదు చేశారు. భూ ఆక్రమణదారుడు గుట్టుచపుడు కాకుండా పోరంబోకు భూమిని అమ్మకానికి సమాయత్తమవుతున్నట్లు సమాచారం. ఇదే ప్రాంతంలోని పోరంబోకు భూములను చాలావరకు ఆక్రమించి, పంట పొలాలుగా సాగుచేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోడం లేదు. సర్వే నెంబర్ 278లో భూమి ఆక్రమణను అడ్డుకుని. కబ్జాదారునిపై ఎస్ఐ మల్లికార్జునకు ఫిర్యాదు చేసినట్లు తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ విలేకర్లకు తెలిపారు.

## పార్టీని బలోపేతం చేసుకుందాం..

**: బారులు తీరిన కార్యకర్తలు నాయకులు.**



**ఆదోని డిసెంబర్ 22 ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన గుడిసె ఆది కృష్ణమ్మను గౌరవప్రదంగా కలిసేందుకు తెలుగు తమ్ముళ్లు భారీగా తరలివచ్చారు. గుడిసి ఆది కృష్ణమ్మ నివాసంలో తెలుగు తమ్ముల నీరాజనంతో ఆమె గడపలో కిటకిటలాడింది. వచ్చిన ప్రతి కార్యకర్త శాలువా పూల బొక్కే పూలమాలలతో సన్మానం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన తెలుగు తమ్ములను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మంచి సేవ కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటిపై తెలుగుదేశం పార్టీ జెండా ఉండే విధంగా, ప్రతి గడపలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫోటో ఉండే విధంగా కృషి చేయాల్సిన అవసరం మనందరిపై ఎంతైనా ఉందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్ష పది వచ్చిన శుభ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు గడప వద్దకు వెళ్లి మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సమన్వయంతో తెలుగుదేశం పార్టీ ఇచ్చే ప్రతి ఆదేశాలను అనుసరిస్తూ విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. అంతకుముందు ఆమె స్వగృహం నుంచి అభిమానులు కార్యకర్తలు భారీగా బైక్ ర్యాలీతో ఎన్టీఆర్ విగ్రహం వరకు వెళ్లి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేసి కార్యకర్తలు నాయకులతో ఎన్టీఆర్ ఎన్టీఆర్ విగ్రహం కూడల నుంచి బీమాస్ కూడలి మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సభ్యుడు ఆరెకల్ రామకృష్ణ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి. పూర్వ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప. ఉమ్మి సలీం టిడిపి బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు శ్రీరాములు, మాజీ ఎంపీపీ మురళి, మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప, మాజీ ఎంపీపీ బడాయి పంపపతి. మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్స్టేషన్ను తనిఖీచేసిన ఆళ్లగడ్డ డిఎస్పీ

**కొలిమిగుండ్ల, డిసెంబరు 22, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్స్టేషన్లో సోమవారం ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్ వార్షిక తనిఖీల్లో భాగంగా కొలిమిగుండ్ల పోలీస్స్టేషన్ను తనిఖీచేసి స్టేషన్ రికార్డులు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈతనిఖీల్లో కొలిమిగుండ్ల సిఐ రమేష్బాబుకు సూచనలు, సలహాలు తెలియజేశారు.



## అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా.. పరిష్కారం

**: పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో, గడువులోపు పరిష్కరించాలి**

**: ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల నుండి సానుకూల స్పందన రావాలి**



**కర్నూలు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ – పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సూచించారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలపై స్పష్టమైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని, పరిష్కారంపై అధికారులతో సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శాఖకు సంబంధించిన ఫైళ్ల నిర్వహణ పూర్తిగా ఈ-ఆఫీస్ విధానంలోనే జరగాలని, ఫిజికల్ ఫైళ్లను అనుమతించబోమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కింది స్థాయి అధికారుల వరకు ఈ-ఆఫీస్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఈ అంశంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల్లో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ ఏర్పడేలా ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా పెన్షన్లు, దీపం, పారిశుధ్యం, అన్న క్యాంటీన్లు, వైద్య ఆరోగ్యం వంటి శాఖలపై ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్బ్యాక్ రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఫారెస్ట్, ఇరిగేషన్, మధ్యాహ్న భోజనం, సంక్షేమ శాఖలు, క్రీడలు తదితర శాఖల అధికారులు కూడా ప్రజల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని శాఖలు సన్నద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, కొండయ్యతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాలికలపై లైంగిక వేధింపుల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, డిసెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధిః**

బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆదేశించారు. సోమవారం ప్రజా పరిష్కారవేదిక కార్యక్రమం అనంతరం బాలికలపై లైంగిక వేధింపుల నిర్మూలనపై అవగాహన, టోల్ ఫ్రీ నంబర్ల గోడపత్రికను జిల్లా కలెక్టర్ అవిష్కరించారు. ఈసందర భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు మరియు బాలికలపై జరుగుతున్న



వేధింపులు, నిరోధించే చట్టాలపై ప్రతిఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సమాజం బాధ్యతగా తీసుకొని ఈ అకృత్యాలను అరికట్టెందుకు కృషిచేయాలన్నారు. అనంతరం అంగన్వాడీ సూపర్వైజర్లకు, టీచర్లకు 5-జి సెల్ఫోన్లను జిల్లా కలెక్టర్ పంపిణి చేశారు.

## రైతులకు న్యాయం చేయాలని ఎస్పీకి ఫిర్యాదు

**- రూ1,66,88,045 అప్పు చేసిన వ్యాపారస్థులపై చర్యలు తీసుకోవాలి**

**- సుమారు రెండు సంవత్సరాలనుండి న్యాయం అందడం లేదు**

● వివరాలు 2లో



## ముక్కోటి ఏకాదశికి.. ముస్తాబవుతున్న.. మద్దిలేటయ్య..!

**- ఎర్రమల్ల కొండల్లో కోరిన భక్తులకు కొంగుబంగారంగా కొలువైన మద్దిలేటి స్వామి**





**బేతంచెర్ల, డిసెంబరు 22, ప్రభాతవార్తః**

ప్రకృతి సౌందర్యాల నడుమ మద్దులేరు సమీపాన ఎర్రమల్ల కొండల్లో కొలువైన శ్రీగణమద్దిలేటి లక్ష్మీ నరసింహాస్వామి ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్నారు. జిల్లాలో ప్రముఖ వైష్ణవ క్షేత్రంగా పేరొందిన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి ఆలయానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు. స్వామివారి ఉత్సవాల్లో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇందులో భాగంగా ఈనెల 28 నుంచి 31 వరకు అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించేందుకు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ మరియు కార నిర్వాహణ అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చురుగ్గా ఏర్పాట్లను చేపట్టడం జరిగింది. స్వామివారి ప్రతిమతో పాటు శ్రీమహాలక్ష్మి అమ్మవారి ప్రతిమను విద్యుత్ కాంతులతో అలంకరిస్తున్నారు. అనేక చోట్ల విద్యుత కాంతులతో కూడిన స్వామి అమ్మవార్ల విద్యుత్ దీపాల మధ్య నమూనాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే ప్రత్యేక కళ్యాణమండపం భక్తుల కోసం ప్రసాద వితరణకు ప్రత్యేక ఏర్పాట్లను చేయడం జరుగుతుంది. అలాగే వివిధ పోటీల్లో భాగంగా బండలాగుడు, కబడ్డీ పోటీలను నిర్వహించేందుకు ప్రత్యేకచర్యలు చేపట్టడం జరిగింది. భక్తులు ఆలయ పరిసరాల్లోకి ప్రవేశించగానే అధ్యాత్మికత ఉట్టిపడేలాగ ఆలయ పరిసరాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడంలో ఆలయ సిబ్బంది ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో నిమగ్న మయ్యారు. ఇప్పటికే సామాన్య భక్తులతో పాటు పలువురు ప్రముఖులకు స్వామివారి ఉత్సవాల ఆహ్వానపత్రికలను పంపిణి చేయడం జరిగింది. గ్రామ గ్రామాన గోడపత్రికలను ప్రదర్శించడంతో పాటు ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. స్వామివారి ఉత్సవాల్లో భక్తులు విరివిగా పాల్గొని కన్నుల పండువగా జరిగే స్వామివారి కళ్యాణోత్సవంతో పాటు ఇతర కార్యక్రమాలను తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఉపకమిషనర్ మరియు ఈవో రామాంజనేయులు కోరారు.



## మరిది చేతిలో వదిన హత్య..!

**ఆస్పరి, డిసెంబరు 22, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తొగలగల్లు గ్రామంలో గొల్ల గంగావతి (26) అను మహిళను రోకలి కట్టెతో కొట్టి హత్య చేసిన ఘటన సోమవారం సంచలనం రేపింది. వివరాల మేరకు కల్లపర్రి గ్రామానికి చెందిన గొల్ల చిన్న ఉరుకుంద వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నా రైతు. ఆయన కూతురు గంగావతిని ఎనిమిదేళ్ళ క్రితం తొగలగల్లు గ్రామానికి చెందిన గొల్ల అహోబిలం కు ఇచ్చి వివామాం చేశారు. వారికి ఒక కుమాఉడు ఒక కుమార్తె ఉన్నారు. కాగాసెప్టెంబరు 4వ తేదీన భర్త హత్య కేసులో గంగావతి జైలుకు వెళ్ళి బెయిల్పై అక్టోబరు 28న విడుదలైంది. అన్నను చంపిన వదిన కళ్ళ ఎదుటే ఉంటే మాకు పరువు పోయిందని గొల్ల పెద్దయ్య గొడవ పడుతుండేవాడని అదే క్రమంలో అన్నను చంపిన వదినపై ప్రతికారం తీర్చుకోవాలని ఆదివారం రాత్రి రేకుల కొట్టంలో నిద్రిస్తున్న ఆమెను రాత్రి పదిన్న గంటల సమయంలో గొల్ల పెద్దయ్య మేము నిద్రిస్తున్న కొట్టందగ్గకు వచ్చి తలుపు జరుపుతుండగా శబ్దం రావడంతో తాను లేచి ఎవరు అంటూ ముందుకు వెళ్ళగా పెద్దయ తనను బయటికి తోసేసి అక్కడే ఉన్న రోకలికట్టెతో కొట్టి ప్రాణాలు తీశాడు. ఘటన అనంతరం నిందుతుడు మోటారు సైకిల్పై పరారు అయినట్లు సమాచారంజ భాధితురాలి తండ్రి గొల్ల చిన్న ఉరుకుంద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుననట్లు పోలీసలు తెలిపారు.



# అంగన్వాడీ వ్యవస్థ బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

– 5జీ ఫోన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు,డిసెంబరు 22,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య 5జీ సెల్ పోన్లను పంపిణి చేశారు. సోమవారం స్తానిక ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపివో మంగవల్లి అధ్యక్షతన జరిగిన 5జీ సెల్ పోన్ల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజయ్యారు.. ఈ సంధ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని, అలాగే అంగన్వాడీ కార్యకర్తలకు, సహాయకుల సమస్యలు పరిష్కారించేందుకు తన వంతు కృషి చేస్తానని, సెల్ పోన్లను విధులలో సక్రమంగా సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని, గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు మెరుగైన సేవలు అంధించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగ పదవీ విరమణ తరువాత లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిపిట్ కల్పించామన్నారు. షెక్టార్ పరిధిలో పని ఏస్తున్న 287 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, ఒక బ్లాక్ కో..ఆర్డీనేటర్ మరియు 12 మంది సూపర్‌వైజర్లకు 5జీ సెల్ ఫోన్లను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్రమణ్యం శర్మ, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, సోసైటి చైర్మన్ ముర్తుజావలి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు బి.ఆశీర్వాదమ్మ, వెంకటేశ్వరమ్మ, అనురాధ, శేషమ్మ, వేమారెడ్డి రేణుక, వరలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని కలిసిన మాండ్ర శివానందరెడ్డి



**నందికొట్కూరు,డిసెంబరు 22,ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ను నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానంద రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఆయనస్వగృహంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. మాండ్ర శివానందరెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూల్ తరహాలో అభివృద్ధి పరిచి ప్రభుత్వ పాఠశాలలసంఖయను పెంచేలా చర్యలు తీసుకోవాలని అలాగే తంగడంచ సీడ్ పార్కును అభివృద్దిపరచాలని, మిడుతూరు ఎత్తిపోతల పథకం ఏర్పాటు గురించి, పలు సమస్యలను మంత్రితో చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు మాండ్ర తెలిపారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన..



ఆలూరు,డిసెంబరు 22,ప్రభాతవార్త: స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నైపుణ్యాభివృద్ది మరియు శిక్షణ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత యువకుల కొరకు సోమవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పంధన లభించింధి. పాల్గొన్న నియోజక వర్గం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి ఊపేందుకే ఇలాంటి జాబ్ మేళా నిర్వహిస్తోందని, దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఎల్ ఆనంద్ రాజ్‌కుమార్ మాట్లా డుతు జాబ్ మేళాకు 12 కంపెనీలు వచ్చాయని, ఇంటర్వ్యూ కు 207 మంది హాజరు కాగా అందులో 67 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగం కొరకు ఎంపిక అయ్యారని ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, స్కిల్ హాబ్ కో..ఆర్డీనేటర్ వీరేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపాలోనే బిసిలకు సముచిత స్థానం..

– జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మను సన్మానించిన కోసిగి నాయకులు..



**కోసిగి, డిసెంబరు 22, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీలోనే బిసిలకు సముచిత స్థానం ఉందని, బిసిల అభ్యున్నతికి టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కృషిచేస్తున్నాడని ఇందుకు బిసీ మహిళ గుడిసె కృష్ణమ్మకు అధ్యక్ష పదవి కట్టబెట్టడమే ఇందుకు నిదర్శనమని టీడీపి జిల్లా ఉపాధ్యక్షులు, కోసిగి మండల సీనియర్ నాయకులు ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, తోవి రామకృష్ణ, నాడుగేని అయ్యన్నలు అన్నారు..కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన గుడిసె కృష్ణమ్మను కోసిగి మండల నాయకులు సోమవారం ఆమె స్వగృహంలో కలసి శుభాకాంక్షలు తెలిపారు.. కోసిగి నాయకులు మాట్లాడుతూ గత ఎంతో కాలంగా టీడీపిలోనే ఉంటూ సేవలను అందించిన వాల్మీకి ముద్దుబిడ్డ గుడిసె కృష్ణమ్మకు జిల్లా పార్టీ పగ్గాలు అందించడం వాల్మీకి లోకానికే శుభపరిణామ మన్నారు.. జిల్లా స్థాయిలో బీసీ లకు అందులో వాల్మీకిమహిళకు అధ్యక్ష పదవి ఇవ్వడం చంద్రబాబుకే సాధ్యమన్నారు. కోసిగి మండలం కొల్మాన్‌పేట గ్రామ ఆడపడుచు గుడిసె కృష్ణమ్మకు ఈలాంటి అవకాశం రావడం హర్షనీయమన్నారు. నాయకులు జ్ఞానేష్, ఈరెడ్డి, కోసిగి మండల టీడీపీ నాయకులు, పాల్గొన్నారు..

## సమస్యను అక్కడికక్కడే పరిష్కరించిన ఎమ్మెల్యే బుడ్డా



**వెలుగోడు,డిసెంబరు22, ప్రభాతవార్త ;** వెలుగోడు పట్టణ ంలోని ఉర్దూ, అరిబిక్ పాఠశాల పరిసరాలలో నెలకొన్న సమస్యను ఎమ్మెల్యేబుడ్డా రాజశేఖర్‌రెడ్డి దృష్టి తీసుకెళ్తె అక్కడికక్కడే పరిష్కరం చేశారు. సోమవారం వెలుగోడు పట్టణంలో పలు అభివృద్ధి పనుల ప్రారం భోత్స వానికి వచ్చిన శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని కలిసి ఎస్‌డీపీఐ నాయకులు ఉర్దూపాఠశాల పరిసర ప్రాంతంలో దీర్ఘకాలంగా నెలకొన్న పారిశుధ్య సమస్యను ఆయన దృష్టికి తీసుకె ళ్ళారు. అయన వెంటనే గ్రామపంచాయితీ కార్యదర్శి నరేంద్రతో మాట్లాడి అ ప్రాంతంలో మొక్కలను నాటి చుట్టు కంచ ఏర్పాటు చేయాలని అదేశించారు. సమస్యను అక్కడికక్కడే పరిష్క రించడంలో అక్కడి ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బంది తొలగించిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞత లు తెలిపారు. ఎస్‌డీపీఐ అధ్యక్షులు అరీఫ్, తౌపిక్,మునీర్,ఇంతియాజ్,ఫయాజ్,ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## అభివృద్ది పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వెలుగోడు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** పట్టణంలోని పలు అభివృద్ది పనులను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ వేల్పుల జైపాల్, ఈవో నరేంద్ర బోకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ముందుగా సర్వమత ప్రార్థనలు చేశారు. 15వ ఫైనాన్స్ నిధులు రూ.22 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయితీ వాణిజ్య సముదాయాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అలాగే 15వ ఫైనాన్స్ నిధులు రూ.12 లక్షలతో వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. సిరాజుల్ ఉలూమ్ అరబిక్ మదరస మౌలానాలు ఎమ్మెల్యేను మదరసలోకి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. స్తానిక రోకియా బి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా ముతవల్లిలు ఎమ్మెల్యేను శాలువలతో సన్మానించారు. తహసిల్దార్ శ్రీనువాసులుగౌడ్, ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి, పిఆర్‌డిఈ అయాజ్ అహమ్మద్, డిప్యూటి ఎంపిడివో చాంద్‌బాష, నాయకులు అన్నారపు శశిరెడ్డి, ముల్లా అబ్దుల్‌కలాం, ఎల్లా కృష్ణుడు, అమీర్‌హుంజా, మోమిన్ రసూల్, శీలం వీరభద్రుడు, ఖలీల్‌ఖాన్, సూర్యనారాయణ, చంద్ర, రఘుస్వామిరెడ్డి, ఎం.సుధాకర్‌రెడ్డి, డాక్టర్.జాకీర్‌హుస్సేన్, ముక్కమల రమణారెడ్డి, ముల్లా షబ్బీర్, ఇంతియాజ్, ఆసార్ రజీర్, సయ్యద్‌బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నూలులో గౌరు చరితా రెడ్డికి ఘన స్వాగతం

**కర్నూల్ హాస్పిటల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి గౌరు చరితా రెడ్డి ఈ రోజు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగరాజు యాదవ్, కె.డి.సి.ఎం.ఎస్ చైర్మన్ శ్రీ వై. నాగేశ్వరరావు యాదవ్ ఆమెకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీ.శే. నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి గౌరవనీయులు శ్రీ నారా లోకేశ్ , రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ పల్లా శ్రీనివాసులు తనపై ఉంచిన నమ్మకంతో రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన నంద్యాల జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో నంద్యాల జిల్లా నాయకుల సహకారంతో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌ను గౌరు చరితా రెడ్డి కట్ చేసి, ఒకరికొకరు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.

## కోట్ల కుటుంబం కోసమే పని చేస్తాం



**ప్యాపిలి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** వ్యక్తిత్వం, పనిచేసే సామర్థం ఉన్న వారినే పదవులలో నియమిస్తారని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి అన్నారు. స్థానిక టీడీపీ కార్యాల యంలో సోమవారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వైసీపీ నుండి వచ్చారని విమర్శలు చేస్తున్నారని, కోట్ల కుటుంబం కోసం వైసీపీకి రాజీనామా చేసి వచ్చామని స్పష్టం చేశారు. పదవులు తమకేమి కొత్త కాదని, తమ పూర్వీకులు ప్రజా ప్రతినిధులుగా పని చేశారని, ప్రజల కోసమే పని చేసిన చరిత్ర తమకు ఉందని పేర్కొన్నారు. పని చేస్తామనే నమ్మకంతోనే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని తన భార్యకు ఎమ్మెల్యే ఇప్పించారని తెలిపారు. మండల కన్వీనర్ గా పని చేసిన వ్యక్తి ఒక కేసులో అనుభవించి వచ్చారని విమర్శించారు. కేడీసీసీ డైరెక్టర్ సీమ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కోట్ల కుటుంబం ఎక్కడ ఉంటే తాము అక్కడే ఉంటామని, వారి కోసం ఏమైనా చేస్తామని, వైకాపాకు రాజీనామా చేసి టీడీపీలో చేరి కోట్ల గెలుపు కోసం పని చేశామని తెలిపారు. మండల టీడీపీ అధ్యక్షునిగా పని చేసిన వ్యక్తి అవాస్తవ ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు. రాజా నారాయణమూర్తి భార్యకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇస్తే మీకెందుకు కడుపు మంటని ప్రశ్నించారు. మీ నిర్వాహకం వల్లనే ఇప్పటి వరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఖాళీగా ఉంచారని పేర్కొన్నారు. టిడిపి మండలాధ్యక్షులు మెట్టుపల్లి సుదర్శన్, మైనార్టీ నాయకులు ఖాజా పిరా, ప్రసాద్ రెడ్డి, చల్లా వీర, ఎస్కెవలి, కలచట్ల ప్రసాదు, ప్రిన్సిపాల్ మధు, బాల రంగడు, హుస్సేనాపురంగుండాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా తెచ్చిన జి రామ్ జి పేరును రద్దు చేయాలి



**ఆలూరు,డిసెంబరు 22,ప్రభాతవార్త:** వామపక్షాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం పేరు మారుస్తూ కేంద్రం కొత్తగా తెచ్చిన బి.జి.రాంజీ బిల్లు 2025 కు వ్యతిరేకంగా ఆలూరు గెస్ట్ హౌస్ నుండి ర్యాలీగా వచ్చి సిపిఎం, సిపిఐ ఆద్వర్యంలో అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన తెలిపారు. సోమవారం సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి హనుమంతు, కేసీ నారాయణస్వామి, సిపిఐ సీనియర్ నాయకులు భూపేష్, కారుమంచి మాట్లాడుతు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ చట్టాన్ని మార్చడం తీవ్రమైన అన్యాయమని వారు తెలిపారు. 2005లో వామపక్షాల ఒత్తిడితో యూపియే ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసిందని, ఈ చట్టం నుండి మహాత్మ గాంధీ పేరును తొలగించడంతో పాటు గ్రామీణ ఉపాధి హామీ రంగాన్ని కుదిస్తూ రాష్ట్రాలపై భారాలు మోపుతూ కొత్త చట్టం తేవడం సరైంది కాదని వెంటనే నిర్ణయాన్ని రద్దు చేసుకోవాలని లేని పక్షంలో వామపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆంధోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. సిపిఎం ఆలూరు ప్రాంతీయ నాయకులు మైనా, కృష్ణ, వీరన్న, నాగరాజ్, వీరేష్, శేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు బసవరాజ్, ఉమేష్, సిపిఐ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, భాష, సిద్దిలింగ, బాలప్ప పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి



**ఆస్పరి,డిసెంబరు 22,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతి కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతు గణితం యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. పురాణాత్మకతను ఏ విధంగా పరిష్కారించగలుగుతామో మన జీవితంలో వచ్చిన సమస్యలకు పరిష్కారం గణితం నేర్చుకోవడం జరిగిందన్నారు. భారతదేశానికి చెందిన గొప్ప గణిత మేదావి.10 సంవత్సరాల వయస్సులోనే ప్రకృతి సిద్దమైన ఎస్ఎల్ త్రికోణమితిలో అనేక సమస్యలను స్వయంగా సాధించారు..1729 ను రామానుజన్ సంఖ్యగా పిలుస్తారు.రెండు సంఖ్యల ఘనల మొత్తంగా రెండు విధాలుగా రాయవచ్చు అని విద్యార్థులకు వివరించారు. గణితంపై మక్కువ పెంచుకుంటే ఎన్నో ఉపయోగాలు ఉంటాయని విద్యార్థులకు తెలియజేశారు. అధ్యాపకులు, శేఖరర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితకు అభినంధనలు



**నందికొట్కూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధిష్టానం నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ని నియమించడంతో జిల్లాలో ఆమె అభినంధనలు వెల్లువెత్తాయి. సోమవారం నందికొట్కూరు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గౌరు చరితారెడ్డి ని కలిసి అభినంధనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, అల్లూరు గ్రామ సర్పంచ్ చిన్న నాగలక్ష్మయ్య, క్లస్టర్ కో-ఆర్డీనేటర్ మద్దిలేటి, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, ఫరూక్ తదితరులు

## వైసీపీ కార్యకర్త మృతి పార్టీకి తీరని లోటు

**రుద్రవరం, డిసెంబరు 22, ప్రభాతవార్తః**

మండల కేంద్రంలోని దళితకాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త గంగుల కుటుంబ వీరాభిమాని నందవరం రాముడు (టైలర్) (60) మృతి వైసీపీ పార్టీకి తీరనిలోటని ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు కమిటీ మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లం పుల్లయ్యలు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రాత్రి నందవరం రాముడు మృతిచెందిన విషయం తెలుసుకున్న తాము మృతుని ఇంటివద్దకు వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించామన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేశారు.ఈ కార్య క్రమంలో ఎంపీపీ మబ్బు బాలస్వామి, కొల్లం కెసి నరసింహులు, తెలుగు చిన్న నాగన్న, నల్లవాగుపల్లె ఖాదర్ బాష, బాచుపల్లె పాములేటి తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## మాలమహానాడు ఆధ్వర్యంలో పివి రావు వర్ధంతి



**నంద్యాల, డిసెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధిః** మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పివి రావు 20వ వర్ధంతి సందర్భంగా నంద్యాల పట్టణంలోని మాలమహానాడు కార్యాలయంలో స్వర్గీయ పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వైసీ పుల్లయ్య, మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరిలు మాట్లాడుతూ పివి రావు వర్గీకరణ ఉద్యమంలో తన ఉద్యోగ సైతం లెక్కచేయకుండా ప్రాణాలు అర్పించారని మాల సోదరులందరు పివి రావు బాటలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షుడు బి మద్దిలేటి, మాలమహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు రాజేంద్ర, మద్దూరు మాజీ సర్పంచ్ మద్దిలేటి, నంద్యాల జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇల్లూరి భూపాల్ తదితర మాలమహానాడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి విశేషకృషి



**నంద్యాల, డిసెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధిః** జిల్లాలోపనిచేస్తున్న గిరిజన సంక్షేమశాఖ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిపరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు పి వెంకటప్ప పేర్కొన్నారు. సోమవారం ఎస్బీఐ కాలనీలోని రామకృష్ణ పిజి కళాశాల సెమినార్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు పి వెంకటప్ప గిరిజన సంక్షేమశాఖ ఉద్యోగుల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర ్బంగా ఎస్టీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి విశేషకృషిచేయడం జరుగుతుందన్నారు. అధికారులు ఎస్టీ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్నిమౌలిక వసతులు కల్పించి విద్యార్థుల శ్రేయస్సుకు కృషిచేయాలన్నారు. గిరిజన వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య చాల తక్కువగా ఉందని వచ్చే ఏడాది ప్రతివసతి గృహంలో 100 శాతం విద్యార్థులు చేర్చేవిధంగా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని హాస్టల్ వార్డన్‌లకు సూచించారు. ఎస్టీ వసతి గృహాల గదుల సమస్య, మంచినీటి సమస్య, మరుగుదొడ్ల సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈసమస్యలన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషిచేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న గిరిజన సంక్షేమశాఖ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వారి సమస్యలపై పలు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని ఈసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఇక నుండి ఎస్టీ వసతి గృహాలను అకస్మికంగా తనిఖీచేయడం జరుగుతుందని విద్యార్థుల నుంచి ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత అధికారులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గిరిజనసంక్షేమశాఖ అధికారులు, వసతిగృహాల వార్డెన్‌లు, ఉద్యోగులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## హిజాబ్ అంశంపై బీహార్ సిఎం వ్యాఖ్యాలు సరికాదు




**ఆళ్లగడ్డ, డిసెంబరు 22, ప్రభాతవార్తః** బీహార్ ముఖ్యమంత్రి హిజాబ్‌కు సంబంధించిన వ్యాఖ్యాలు ముస్లీంల మనోభావాలు దెబ్బతియ డమే కాకుండా భారత రాజ్యాంగం కల్పించిన మతస్వేచ్ఛా హక్కులపై ప్రశ్నార్థకంగా మారాయని హిజాబ్‌పై బీహార్ సిఎం వ్యాఖ్యాలు సరికాదని ఎస్డీపిఐ వైస్ ప్రసిడెంట్ అబ్దుల్ కలాం అన్నారు. సోమవారం బీహార్ సిఎం వ్యాఖ్యాలకు వ్యతిరేకంగా ఆళ్లగడ్డలోని నాలుగు రోడ్ల కూడలిలో జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బరగొడ్ల ఉశేన్ బాషా, నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ చైర్మన్ డా.వెస్లీ, మాలమహానాడు జిల్లా ఇంచార్జీ బక్కవాళ్ల చంద్రశేఖర్, సెక్రెటరీ చక్రవర్తి, రజకుల సంఘం నాయకులు అమడాల రమణ, నూర్ బాషా సంఘం నాయకులు మస్తాన్, జేఏసీ కమిటీ సభ్యులు బైక్ మెకానిక్ నూర్ బాషా, ఉశేన్, మజీద్, మౌజర్లు ఉశేన్ బాషా, మహిళలతో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్బంగా ఎస్డీపిఐ నాయకులు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ హిజాబ్ అనేది ఒక మాతాచారం మాత్రమే కాకుండా మహిళల గౌరవమని వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రతీక అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా మాట్లాడాలని మతవిశ్వాసాలపై అనవసర వ్యాఖ్యాలు సరికాదన్నారు. హిజాబ్‌పై ఎలాంటి వివక్షను సహించబోమని అవసరమైతే ప్రజాస్వామ్యపద్ధతుల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

## పంట నమోదు తప్పనిసరి

**కొత్తపల్లె, డిసెంబరు 22, ప్రభాతవార్తః**

రైతులు రబీలో వేసిన పంటలకు పంట నమోదు తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి అమిరున్నీసా బేగం అన్నారు. సోమవారం మండల కేంద్రం కొత్తపల్లె వ్యవసాయ అధికారి కార్యాలయం నందు రైతు సేవా సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబంధించి రైతులు పంట నమోదుచేసుకోవాలన్నారు. రైతులకు ఫార ్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారానే ప్రభుత్వ పథకాలు రైతులకు అందుతాయన్నారు. యూరియా పంపిణిలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు ప్రభుత్వం అందిస్తున్న పొలం పిలుస్తుంది, పొలం బడి వివిధ సర్వేల గురించి సిబ్బందికి వివరించారు. వ్యవసాయ విస్తరణాధికారి నాగశ్రీ, అయా గ్రామాల రైతు సేవా సిబ్బంది, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల కోసం కలిసిరావాలి



**బేతంచెర్ల, డిసెంబరు 22, ప్రభాతవార్తః** బీసీలు పార్టీలకతీతంగా హక్కులను సాధించుకునేందుకు కలిసిరావాలని బీసీ నాయకులు అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, మోహన్ గౌడ్ సోమవారం పిలుపునిచ్చారు.పలువురు బీసీ నాయకు లతో కలిసి ఓ ప్రైవేట్ కార్యాలయంలో సమావేశం నిర ్వహించారు. వారు మాట్లాడుతూ రాజకీయాలకు, వర్గాలకతీతంగా మండలంలోని బీసీలందరు కదలిరావాలని పిలుపునిచ్చారు. పదిరోజుల్లో బీసీ మండల కమిటీ ఏర్పాటుచేయడం జరుగుతుందని ప్రతి గ్రామం నుండి అన్నివర్గాలకు చెందిన వారికి కమిటీలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎన్నోరకాలుగా ఇబ్బందులు పడుతున్న బీసీలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక ఎదుగుదల కోసం ఐక్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ముక్కాపురం సర ్పంచ్ నాగరాజు నాయుడు, గోర్లగుట్ట నందిపల్లె నాగేష్, రుద్రవరం సురేష్, రంగాపురం మధుశేఖర్ గౌడ్, మహేష్ పాల్గొన్నారు.

## చెంచు, సుగాలి బడి పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణి



**కర్నూలు విద్య, డిసెంబరు 22, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం గుండాల గట్టు గ్రామ చెంచు, సుగాలి బడి పిల్లలకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర చైర్మన్ ఈదురు పద్మాకర్, కర్నూలు జిల్లా చైర్మన్ రోషన్న (రిటైర్డు డిప్యూటి డైరెక్టర్) నోట్‌బుక్స్, పెన్స్, పెన్సిళ్లు, జామెంటరీ బాక్సులు ముసలివారికి బెడ్‌షీట్స్ పంపిణిచేయడం జరిగింది. ఎన్‌హెచ్‌ఆర్సీ లేబర్ యూనియన్ లీడర్ గడిగా అడివప్ప, ఎస్టీబిసి రిటైర్డు ప్రిన్సిపాల్ దేవరాజు, రక్షణ, గోపాల్ పాల్గొన్నారు. రాష్ట్ర చైర్మన్ ఈదుర్ పద్మాకర్ మాట్లాడుతూ ప్రతినెల రెండు గ్రామాల్లో పేద పిల్లలకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తగిన సహాయం చేయడానికి ముందుంటామని తెలిపారు.

## ఇంటింటా పల్స్‌పోలియో కార్యక్రమం



**చాగలమ ర్రి, డిసెంబరు 22, ప్రభాతవార్తః** చాగలమ ర్రి పట్టణంలోని హై రిస్కు ప్రాంతాలైన చాగలమ్మ చెంచుకాలనీ, జాతీయ రహదారి పక్కన పూరిగుడిసెల్లో నివాసం ఉంటున్న వలస కుటుంబాల్లో చిన్న పిల్లలకు ఇంటింటికి పల్స్‌పోలియో చుక్కల కార్య క్రమంలో భాగంగా వైద్యులు ఇమ్రాన్ సోమ వారం పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ 0–5 సంవత ్సరాల లోపు చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయాలని సూచించారు. చిన్నారులకు టీకాలతో పాటు పోలియో చుక్కలు వేయాలన్నారు. 256 మంది చిన్నారులకు ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్లు వేయడం జరిగిందన్నారు. మొబైల్ టీమ్ హైరిస్కు ఏరియాల్లో పర్యవేక్షించి పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయడం ద్వారా 99 శాతం పూర్తిచేయడం జరిగిందన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి పాల్గొన్నారు.

## స్టేడియంలో క్రీడలకు ప్రోత్సాహం అభినందనీయం



**ఆత్మకూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో కేవీకే స్టేడియంలో 8 రకాల క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్న శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని ఏపీ స్పోర్ట్స్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. సోమవారం అమరావతిలో రాష్ట్ర క్రీడ కార్యాలయంలో స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆత్మకూరు కెవికె స్టేడియంలో నిర్వహించడం క్రీడ విషయాలను చర్చించుకున్నారు ఈ సంవత్సరంలో ప్రతినెల ఏదో ఒక క్రీడ నిర్వహిస్తువాటితో పాటు క్రీడల్లో ప్రతిభ చూపి రాష్ట్ర జాతీయ స్థాయిలో సెలెక్షన్స్ తెచ్చుకుంటు న్నారని ఇంతలా స్టేడియం లో క్రీడాకారులకు అండగా ఉన్నా రాష్ట్రం లో ప్రతి క్రీడాకారులు ఆత్మకూరు ప్రాంతాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. స్టేడియం అభివృద్ధికి కి ఇండోర్ స్టేడియం కి 98 లక్షల అంచనాలు సిద్ధం చేశామని అన్నారు. ఔట్ డోర్ లో మరో 22 లక్షల అభివృద్ధి నిధుల కోసం అంచనా వేశామన్నారు త్వరలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ద్వారా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. క్రీడాకారులకు స్టేడియంలో క్రీడాకారులకు హాస్టల్ వసతి ఏర్పాటు చెయ్యడం అభినందించదగ్గ విషయమన్నారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్న ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా సేవలు మరువలేని వి అని కొనియాడారు స్టేడియం ఇంచార్జి జునైద్ బాషా వాలీబాల్ కోచ్ నిమ్మి.కృష్ణ ను స్పోర్ట్స్ చైర్మన్ రవి నాయుడు ప్రత్యేకంగా అభినందించారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



**ఆదోనిటౌన్, డిసెంబరు 22, ప్రభాతవార్త;** లయన్స్ క్లబ్ ఆదోని వారి ఆధ్వర్యంలో సోమవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి ఏటా ఆదోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలితో ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, మహిళలకు, చిన్నారులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు జిల్లా చైర్మన్‌లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు, క్లబ్ అధ్యక్షుడు ధర్మారెడ్డి, విశిష్ట సభ్యులు ఓంప్రకాష్ తెలిపారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, రహదారి పక్కన అరుగులు మీద, దేవాలయాల దగ్గర పడుకుని ఉన్న వారికి దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. దుప్పట్లను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సభ్యులు నీల మోహన్, పాడేగల్ మురళీధర్, గోవిందరాజమూర్తి, ఉషారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువులతో పంటలు పండించాలి

**పగిడ్యాల, డిశంబరు 22,ప్రభాతవార్త**

రైతులు రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతో పంటలు పండించుకోవాలనీ ఎంఎఓ మురళీధర్, ఏపిఎం కళావతి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం వ్యవసాయ అనుబంధ శాఖలు డిఆర్‌డిఏ శాఖ అధికారులతో ప్రకృతి వ్యవసాయపై సమన్వయ సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ రసాయనిక మందులు వాడకుండా సేంద్రియ ఎరువులు వాడకం వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆధాయం పొందవచ్చన్నారు. ప్రకృతిలో లభ్యమయ్యే వనరులతో పంటలు పండించడం ఎంతో లాభదాయకమన్నారు. ప్రకృతి వ్యవసాయం అంటే అధారిత ,ప్రకృతిలో దొరికే వనరులతో కసాయాలు , జీవాకృతాలు తయారు చేసుకుని రసాయనాలును పురుగుల మందులు వాడకుండా పంటలను పండించే విధానం ప్రకృతి వ్యవసాయంఅన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటలను ఆహారంగా తీసుకుంటే మనం ఆరోగ్యంగా వుంటామన్నారు. సమావేశంలో ఎన్ఎంఎన్ఎఫ్ గ్రామాలకు సంబంధించి కెపిపి కొత్త గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ అములు గురించి పిఎండిఎస్ గురించి ఎంఏఓ మురళీధర్, ఏపిఎం కళావతి వివరించారు. అదేవిధంగా ఎంఎం ఎస్ ఒబి,లు సిసిలు విఓఎలు విఓ, ఓబిలకు ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది కాషాయాలు, జీమృతాల తయారి విధానం వివరించచారు. మధ్యాహ్నం అనంతరం ప్రకృత వ్యవసాయం ద్వారా పండించిన భోజనం ఏర్పాటు చేయడం గమనార్హం.

## రైతులకు న్యాయం చేయాలని ఎస్పీకి ఫిర్యాదు

**(మొదటి పేజీ తరువాయి ) : వెలుగోడు, డిసెంబరు 22, ప్రభాతవార్త :**

నంద్యాల జిల్లా వెలుగోడు మండలంలోని అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన రైతుల ధ్యానం కొనుగోలు చేసి రూ. రూ1,66,88,045 అప్పు చేసి దొరకకుండా తిరుగుతున్న వ్యాపారస్థులపై సోమవారం నంద్యాల ఎస్పీ సునిల్ శరన్ కి అబ్దుల్లాపురం రైతులు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన వంగాల వెంకటరామిరెడ్డి మరియు పలువురు ఇచ్చిన ఫిర్యాదులో 2023వ సంవత్సరం విజయవాడు చెందిన నలుగురు వ్యాపారస్థులకు రూ.3,68,74,406 విలువ చేసిన ధాన్యం అమ్మడం జరిగిందని అందులో రూ.2,01,86,300 మాత్రమే చెల్లించినట్లు అందులో పేర్కొనడం జరిగిందన్నారు. మిగిలిన డబ్బులు రూ. 1,66,88,045లు ఇవ ్వకుండా వాయిదా వేసుకుంటూ రెండు సంవత్సరాలు అయిందన్నారు. వ్యాపారస్థుల నుండి 15-06-2024 వతేది చెక్కులు తీసుకోవడం జరిగిందని దానిని బ్యాంకులో ప్రజెంట్ చేయగా చెక్కులు చెల్లలేదని దాని మీదు అత్మకూరు మేజిస్ట్రేట్‌కోర్టులో కేసు వేయయడం జరిగిన విషయాన్ని పేర్కొనడం జరిగిందన్నారు. తరువాత ఓ న్యాయవాది మీ డబ్బులు మీకు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి వారిని తెప్పించే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. రైతులైన మేము అప్పులు చేసి కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్మితే వారి మా డబ్బు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని, దీంతో చేసిన అప్పులు పెరిగి మా కుటుంబాలు రోడ్డు పడ్డాయన్నారు. ఇప్పటికైన ఎస్పీ మా న్యాయం చేయాలని కోరారు. వెంటనే దీనిపై దర్యాప్తు చేపట్టిన రైతులకు మోసం చేసిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మోసపోయిన అబ్దుల్లాపురం రైతులు వంగాల నాగేశ్వరరెడ్డి,గని వెంకటరామిరెడ్డి,గోపాల్‌రెడ్డి, వియయ్, రఘు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పరిశుభ్రత అలవాట్లు పెంపొంధించేందుకు ముస్తాబు కార్యక్రమం

– జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా




**నంద్యాల, డిసెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** పాఠశాలలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు పెంపొంధించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ముస్తాబు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి,.రాజకుమారి గణియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పి.ఆర్.ఎస్. హాలులో ముస్తాబు కార్యక్రమంపై సంభంధిత అధికార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు., ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ముస్తాబు కార్యక్రమంలో బాగంగా ప్రతి తరగతి గది, వసతి గృహంలో ఒక ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్నర్‌లో అద్దం, దువ్వాన, టవాలు, సబ్బు, నెయిల్ కట్టర్, హ్యాండ్‌వాష్ బక్కెట్లు వంటి అవసరమైన వస్తువులను అందుబాటులో ఉంచుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో పరిశుభ్రత పట్ల అవగాహాన పెంచేందుకు పరిశుభ్రంగా ఉండే విద్యార్థులను పరిశుభ్రత నాయకులుగా ఎంపిక చేసి వ్యక్తిగత శుభ్రత అంశాలను పరివేక్షించే భాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. మరుగుదొడ్డి వినియోగం వంటి అంశాలపై పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా చార్టులు, పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కోన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రోజువారి వ్యక్తిగత పరిశుభ్రత అలవాటుగా మారడమే కాకుండా పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావడం, క్రశిక్షణ, అత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని కలెక్టర్ తెలిపారు.

## ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో కరెంటోళ్ళ జనబాట కార్యక్రమం

–జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి




**నంద్యాల,డిసెంబరు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా లక్ష్యంగా ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో కరెంటోళ్ళ జనబాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు .జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజిఆర్ఎస్ హాలులో ప్రజా వినతులు స్వీకరణ అనంతరం కరెంటోళ్ళ జనబాట కార్యక్రమంపై కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాగంగా విధ్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది ప్రతి మంగళవారం శుక్రవారాలలో నిర్ధేశిత గ్రామాలు, పట్టణ వార్డులను సందర్శించి నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ పరిస్థితులను పరివీలించి వివరాలు సేకరిస్తారని కలెక్టర్ తెలిపారు. విధ్యుత్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారించడమే ఈ కార్యక్రమము ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ సంధర్భంగా 11 కెవి, ఎల్టీ, వ్యవసాయ విధ్యుత్ లైన్లను కూడా పరిశీలించనున్నట్లు తెలిపారు. వాలిపోయే స్థితిలో ఉన్న విధ్యుత్ స్థంబాలను గుర్తించి మార్పు చేయడం,, ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు డైల్ యువర్ సీఎండి కార్యక్రమం ద్వారా(8977716661)అలాగే ప్రతి సోమవారం ఉదయం 8 గంటల నుంచి 2.30 గంటల వరకు ఇది డైల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం ద్వారా విధ్యుత్ సమస్యలను పరిష్కారించవచ్చని కలెక్టర్ తెలిపారు. అనంతర ం కరెంటోళ్ళ జనవాట కార్యక్రమం పోస్టర్లను కలెక్టర్, ఇతర అధికారులు ఆవిష్కరించారు.

## మిత్రుని కుటుంబానికి అండగా..



**అవుకు, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** తమతో పాటు కలిసి చదువుకొని అకాల మృతి చెందిన మిత్రుని కుటుంబానికి అండగా నిలిచారు తోటి స్నేహితులు. ఇటీవల అవుకు పట్టణానికి చెందిన శనిగల వెంకటేశ్వర్లు గుండెపోటుతో అకాల మృతి చెందాడు. దీంతో 2004 2005 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు అందరూ కలిసి మిత్రుని కుటుంబ సభ్యులకు సోమవారం రూ. 50,000 లు అందజేశారు. అంతేకాకుండా మిత్రుని పిల్లల చదువుల విషయంలో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ పనితీరుపై అసంతృప్తి



**జూపాడుబంగ్లా, డిసెంబర్ 22, ప్రభాతవార్త ;** జూపాడుబంగ్లా మండలంలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థ పనితీరుపై సెర్ప్ అడిషినల్ సిఈఓ శ్రీరాముల నాయుడు అసంత ృప్తి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తి దారుల సంస్థ పనితీరుపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు రికార్డులను పరిశీలిం చారు. భారీగా రుణాలు రికవరీ నిలిచిపోవడంపై ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 8.32 లక్షల రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఉన్నాయని, వీటికి 25 వేల కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అదే విధంగా ఒక్కోక్క సంఘానికి రూ.15 వేల చొపున 3వేల రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు రివ్వాలింగ్ ఫండ్ మంజూరు చేశామనా ్నరు. మెరుగైన, నాణ్యమైన పంటలను ఉత్పత్తి చేయడానికి రైతులను ప్రోత్స హించాలన్నారు. సాంకేతికత, మార్కెటింగ్ సౌకర్యం కోసం సన్న, చిన్న కారు రైతులు. ఉత్పత్తిదారుల సంస్థలో చేరితే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఆతర్థిక బలంతోపాటు మార్కెట్ అనుసంధానం పెంపొందిచుకోవడానికి ఎఫ్‌పిఒలు దోహదపడతాయన్నారు. రైతులకు ఎలాంటి పురోగతిలేని రుణాలు ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా రైతులకు ఉపయోగపడే ఆదునిక వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్లు శ్రీనివాస్, పిడి శ్రీధర్‌రెడ్డి, శ్రీధర్‌రావు, డిపిఎం హనుమంత్ నాయక్, బ్యాంక్‌లింకేజ్ డిపిఎం రంగారావు, ఏపిఎం సురేష్, ఏసి పుల్లయ్య, ఏపిఎం అంబమ్మ, లీగల్ కోఆర్డినేటర్ సుమతి, ప్రకృతి వ్యవసాయం సభ్యులు, రైత్తుఉత్పతి దారుల సంస్థ ప్రసిడెంట్ జంబులమ్మ, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, మాజీ ప్రసిడెంట్ నక్కా మల్లికార్జున, మండల సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, ఈసి సభ్యులు, సిసిలు, విఓఏలు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు జిల్లాతోనే అభివృద్ధి..



**ఎమ్మిగనూరు. డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు జిల్లా అయితే ఆదోని డివిజన్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని లేనిపక్షంలో ఆదోని జిల్లా చేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని చేనేత నాయకులు బుగిడే నాగరాజు పత్రిక ముఖంగా అన్నారు. బుగిడే నాగరాజు మాట్లాడుతూ జిల్లాకు కావాల్సిన వస తులతో పాటు ప్రభుత్వ స్థలంలో ఎలాంటి స్థలసేకరణ లేకుండా సాగు, త్రాగు నీరు,విద్య, వైద్యవసతులు కూడా అన్ని విధాలుగా ఉన్న ఏకైక ప్రాంతం ఒక ఎమ్మిగనూరు అని రాబోయే రోజుల్లో కూడా ఎమ్మిగనూరు జిల్లాగా ఉంటే మిగతా నాలుగు నియోజక వర్గాలు కూడా ఎంతో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఎమ్మినూరు నియోజవర్గ పరిధిలోని బనవాసి గ్రామా ప్రాంతంలో వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది అది దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర నాయకులు అలోచించి ఎమ్మిగనూరు ప్రాంతాని జిల్లా గా చేసి మంత్రా లయం, పర్యాటకంగా ఆలూరు, పత్తికొండ, ఆదోని పారిశ్రామికంగా అన్ని విధాలుగా అందుబాటు లో ఉంటుందని మా ఎమ్మెల్యే బీవీ తెలిపిన విషయాన్ని జేఏసీగా ఏర్పడిన ప్రతిపక్ష నాయకులు కూడా ఎమ్మిగనూరును జిల్లాను కోరడంలో ఏకభవిస్తే మేము కూడా మా ఎమ్మెల్యే ద్వారామద్దతు ఇస్తామని అన్నారు. వారి సౌలభ్యం కొరకు వాళ్ళు చేస్తున్న దీక్షలు ధర్నాలు రాస్తారోకలు ఇవన్నీ వట్టి బూటికంగా మనము పరిగణించవచ్చున్నారు. జెఏసిగా ఏర్పడిన నాయకులు అందరూ ఎమ్మిగనూరు జిల్లాగా మద్దతు ఇస్తూ ఆదోనిని పారిశ్రామికంగా ఎదుగుదలకు అందరూ తోడ్పటు అందిస్తే అందరి కంటే మేమే ముందుండి పోరాటం చేస్తామని చేనేత నాయకులు బుగిడే నాగరాజు తెలిపారు.

## ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



**పెద్దకడబూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడబూరు లో రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ చిత్రపటానికి కరస్పాండెంట్ గోవిందరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉన్నత పాఠశాల ఇన్ చార్జ్ పుల్లయ్య, ప్రాథమిక పాఠశాల ఇన్ చార్జ్ ఫ్రాన్సిస్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు నూర్, శ్రీరామ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 1887, డిసెంబర్ 22న తమిళనాడులో జన్మించారని గుర్తు చేశారు. రామానుజన్ బ్రిటీష్ పరిపాలనా కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త అని, 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరుగా ఎదిగారన్నారు. అనంతరం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తయారు చేసిన మాథ్స్ ప్రాజెక్టుల ప్రదర్శన, విశ్లేషణలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ గోవిందరెడ్డి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే జిల్లా పరిషత్ హై స్కూల్లో కూడా ఉపాధ్యాయులు శంకర్ ఆధ్వర్యం లో వేడుకలు నిర్వహించారు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు గోపాల్ కృష్ణ, రామకృష్ణ, అశోక్, రమేష్, గీత, భార్గవి, రోజా, గోపాల్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

– పొట్లపాడులో రూ.38 లక్షలతో హెల్త్ క్లీనిక్ ఏర్పాటుకు భూమిపూజ



**దేవనకొండ, డిసెంబరు 22, ప్రభాతవార్త;** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పొట్లపాడు గ్రామంలో రూ.38 లక్షలతో హెల్త్ క్లీనిక్ కేంద్రానికి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, టీడీపీ సీనియర్ నాయకుడు రామారావునాయుడులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు గ్రామాల్లోనే వైద్యం అందించేందుకు హెల్త్ క్లీనిక్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, శాంతికుమార్, గిడ్డయ్యగౌడ్, శ్రీనివాసులు, వెంకటేష్, సుధాకర్, రాజగోపాల్‌గౌడ్, చిన్నవెంకప్ప, తిమ్మప్ప, జనసేన నాయకులు కటికె ఉచ్చీరప్ప, రామాంజినేయులు, బంగి చంటిబాబు, ఆంటోనీ, బీజేపీ మండల కన్వీనర్ బొల్లెద్దుల కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ అంతర్ కళాశాల క్రీడల్లో కేఎంసీ ఘనవిజయం



**కర్నూల్ హాస్పిటల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** డా. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 27వ మెడికల్, డెంటల్ అంతర్ కళాశాల క్రీడా పోటీల్లో కర్నూల్ మెడికల్ కాలేజీ (కేఎంసీ) విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారు. బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో కేఎంసీ జట్టు విన్నర్స్‌గా నిలిచి మొదటి స్థానం సాధించగా, ఫుట్‌బాల్ జట్టు రెండో స్థానం, కబడ్డీ జట్టు మూడో స్థానం దక్కించుకుంది. ఈ పోటీలు ఈ నెల 9 నుండి 12 వరకు రాజమండ్రిలోని జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో నిర్వహించగా, విజేత లైన విద్యార్థులను అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ అభినందించారు. కేఎంసీ విద్యార్థులు వైద్య విద్యతో పాటు క్రీడల్లోనూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటుతున్నారని హర్షం వ్యక్తం చేశారు.

## విబిజిరామ్ జి - చట్టం రద్దుచేయకపోతే కేంద్రప్రభుత్వం పతనం - వ్యాకాస




**పగిడ్యాల, డిశంబరు 22,ప్రభాతవార్త ;** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని యథావిధంగా కొనసాగించాలనీ, జాతిపిత పేరును తొలగించి విబి జి రామ్ జి-చట్టం చేశారనీ రద్దుచేయకపోతే కేంద్రప్రభుత్వం పతనం కాకతప్పదనీ వ్యాకాసా జిల్లా కార్యదర్శి పి.పక్కిర్‌సాహెబ్ హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో వ్యవసాయ కార్మికసంఘం -2 మహాసభలు వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకురాలు ఈశ్వరమ్మఅధ్యక్షతన జరిగింది. పి.పక్కిర్‌సాహెబ్ మాట్లాడుతూ ఉపాధిహామీపథకాన్ని నిర్వీర్యచేయడానికి గత 11సంవత్స రాల కాలంలో అరకొరనిదులు కేటాయించి పూర్తిగా ఎత్తివేయాలనే దురుద్దేశంతో విబిజి రాంజీ అనే పేరు పెట్టడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పేరు రత్తుచేయాలనీ కంద్ర ప్రభుత్వం కేవలం 60శాతం ఇస్తామనీ, మిగిలిన 40శాతం రాష్ట్రాలే భరించాలనీ కేంద్రం చట్టం రూపొందించడం దురదుష్టకరమన్నారు. గాంధీ దేశమంతా జాతిపితగా గౌరవిస్తుంటే అర్ఎస్ఎస్ కనుసన్నల్లో పాలన సాగిస్తున్న బిజెపి గాంధీపైన ఉన్న అక్కసుతో గాడ్సేను వారుసులం అంటూ నిరూపించేందుకు పేరు మార్చుతూ లోకసభలో ప్రవేశపెట్టడం లౌకిక పార్టీలన్ని వ్యతిరేకించినా బలం వుందనీ ఆమోదించడం దుర్మార్గమనీ పి.పక్కిర్‌సాహెబ్ అన్నారు.

**వ్యవసాయ కార్మికసంఘం నూత కమిటీ ఎన్నిక :** అధ్యక్షుడుగా బిచ్చన్న, కార్యదర్శిగా మధులత, సహాయకార్యదర్శిగా విజయుడు, ఉపాధ్యక్షుడిగా స్వాముు, సహయకార్యదర్శిగా జయకృష్ణ, కోసాధికారిగా సూరి వీరితోపాటు నలుగురు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు వేణుగోపాల్, శ్రీనివాసులు, నాగేశ్వరావు, నర్సింహులు, మనోహర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యంకు పాల్పడితే కఠిన చర్యలు



**గోనెగండ్ల, డిసెంబరు 22, ప్రభాతవార్త :** గృహాలలో ఎవరైనా విద్యుత్ చౌర్యంకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ షపివుల్లా ఖాన్,చాంద్‌భాషా అన్నారు.సోమవారం కున్నూరు గ్రామంలో విజిలెన్స్ పోలీసులు పర్యటించారు.విద్యుత్ చౌర్యంకు ఎవరైనా పాల్పడుతున్నారా అని సమాచారం తెలుసుకున్నారు. గ్రామస్తులతో సమావేశం అయ్యారు.విద్యుత్ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలను గురించి ప్రజలకు వివరించారు.అలాగే ప్రమాదాలు జరిగినప్పుడు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యుత్ చౌర్యం,ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలకు సంబందించిన పోస్టల్ ్ సను విడుదల చేశారు. విద్యుత్ లైన్‌మెన్ బసవరాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణితంలో విద్యార్థులు రాణించాలి




**గడివేముల, డిసెంబరు 22, ప్రభాతవార్త;** ప్రతిఒక్క విద్యార్థి గణితంలో రాణించాలని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, ఏఓ ఎంబీఎన్ రాఘవేంద్ర పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమ వారం స్థానిక పాంతాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణితపితా మహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు మాట్లాడుతూ గణిత మేధావతి శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ చేసిన సేవల గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదోని మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్మించి, నిర్వహించాలి



**ఆదోని క్రైమ్, డిసెంబర్ 22, ప్రభాతవార్త ;** రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలో పిపిపి విధానాన్ని రద్దు చేయాలని, ఆదోని మెడికల్ కాలేజీని ప్రభుత్వమే నిర్మించి, నిర్వహించాలని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆదోని మెడికల్ కళాశాల వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, సిపిఐ పట్టణ కార్యదర్శి టి వీరేష్, అధ్యక్షతన ధర్నా నిర్వహించడం ఈ ధర్నా కార్యక్రమం ఉద్దేశించి ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్లు లక్ష్మణ రెడ్డి, కొరవి వినయ్ కుమార్, ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అనంతరం మెడికల్ కళాశాలలో పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్లు లక్ష్మణ రెడ్డి, కొరివి వినయ్ కుమార్,సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దిలీప్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నాగరాజు, సిపియు ఎస్ యు రాష్ట్ర నాయకులు కోదండ, బి.ఎస్.పి జిల్లా నాయకులు రామలింగ, మాట్లాడుతూ పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పైన వారు తీవ్రంగా మండిపడ్డారు. ప్రతిపక్షంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వైద్య విద్యకు పేదలకు దూరం చేసే పద్ధతుల్లో 107, 108 జీవోలను తీసుకువచ్చి వైద్య విద్యను 50 ప్రైవేటీకరణ చేస్తే అప్పటిలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ గగ్గోలు పెట్టి పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారని వారు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి దస్తగిరి, పి డి ఎస్ ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుమలేష్, పిడిఎస్ యు ,జిల్లా నాయకులు, సోమలింగ ,అఖండ, డి ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉదయ్, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, మండల కార్యదర్శి కలుభవి రాజు, బసాపురం గోపాల్,ఏఐటియుసి పట్టణ కార్యదర్శి ఎంకప్ప, ఓబి నాగరాజు,సిపిఎం పట్టణ, మండల కార్యదర్శిలు లక్ష్మన్న,, లింగన్న, సీనియర్ నాయకులు రామాంజనేయులు,ఈరన్న, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, మండల అధ్యక్షులు రామాంజనేయులు, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పంపిణీ



**గోనెగండ్ల, డిసెంబరు 22, ప్రభాతవార్త ;** గోనెగండ్ల మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్యకార్మికులకు మూడు నెలలు జీతాలు పంపిణీ చేసినట్లు గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి,కార్యదర్శి సతీష్ తెలిపారు. సోమవారం వారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ డీప్యూటీ ఎంపీడీవో ఆనంతశయన ఆదేశాల మేరకు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల జీతాలను పంపిణీ చేశామన్నారు.మేజర్ పంచాయతీ నందు 17 పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు.గ్రామంలోని పలు వీదులలో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని తాగునీటి సమస్య రాకుండ చూస్తున్నామని తెలిపారు. శానిటరీ ఇన్ ్స పెక్టర్ మలాంగ్, సుబాన్, అనిల్, వార్డు సభ్యులు అక్బర్‌భాషా పాల్గొన్నారు.

## మొదలైన సుంకులమ్మజాతర ఉత్సవాలు

**క్రిష్ణగిరి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మండల పరిదిలోని అమకతాడు గ్రామంలో సోమవారం రోజు సుంకులమ్మ జాతర ఉత్స వాలు అత్యంత వైభవంగా ప్రారంభం అయినాయి.తెల్లవారుజాముననే అమ్మవారికి పంచా మృతాలతో అభిషేకాలు నిర్వహించారు. కుంకుమార్చన మహనీరాజనం, మహనైవేద్యాలు, మంగళహారతి తీర్థప్రసాద వినియోగాలు నిర్వహించారు. సర్వాంగ సుందరంగా అమ్మను అలంకరించారు.నానావిధ పుష్పాలతో అమ్మవారికి అలంకరించి నైవేద్యాలు సమర్పించి హారతిని సమర్పించారు. ఈ వేడుకలు తిలకించడానికి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు గ్రామంలో కోలెన్నల కోలాటాలు,సాంస్కృతిక పౌరాణికనాటక ప్రదర్శనలు చూసి చిన్నారులు కేరింతలతో సందడి చేశారు.

## భావితరాలకు ఫ్యాషన్ అందించేందుకే దిగ్గజాల కలయిక

**కర్నూలు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఫ్యాషన్ లో సరికొత్త ఉరస్పృష్టిస్తూ.. భావితరాలకు మరింత చేరువ చేసేందుకే ఎఫ్డిసిఐ బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ తో సహకారం పై ఆనందంగా ఉందని, లాంటి సహ కారం ద్వారా ఫ్యాషన్ యొక్క రెండు శక్తివంతమైన దిగ్గజాలు ఏకం చేసి భవిష్యత్తును రూపొందిస్తుం దని ఎఫ్డిసిఐ చైర్మన్ సునీల్ సేథి తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కోల్ కత్తా ఎడిషన్ సృజనాత్మకత, సంస్క ృతిలను సంబరం చేసిందని, దేశపు ఫ్యాషన్ లో భవిష్యత్తు ట్రెండ్ కోసం మార్గాన్ని సుగమం చేసిందన్నారు. ఈ ప్రదర్శనకు ప్రధాన ఆకర్షణగా నిలిచిన ఇషాన్ ఖట్టర్ మాట్లాడుతూ బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ లో భాగం కావడం అనేది ప్రయోగాలు చేయాలని, వాటికి మించి ముందుకు కొనసాగా లని నా సొంత సహజమైన ధోరణికి పూర్తిగా అనుగుణంగా ఉందని భావించినట్లు తెలిపారు. హుగ్లీ నది మధ్యలో లంగరు వేసిన పడవపై ప్రదర్శన చేపట్టి., ఫ్యాషన్ యొక్క తెలియాడే థియేటర్ గా మార్చిన ఘనత బ్లెండర్స్ ప్రైడ్ కే దక్కిందన్నారు. డ్రైవర్స్ పడవలోకి రావడం.. కాంతి, పొగ శబ్దాలు సజీవంగా మారడంతో ప్రారంభం కాగా, ఇషాన్ వేగవంతమైన పడవలో రావడంతో నాటకీయమైన ఉన్నతమైన స్థాయిని ముగింపు అందించింది అని చెప్పారు. ఇది దిగ్గజకు హౌరా వంతెనకు ఎదురుగా ఏర్పాటు చేయబడిన సామూహిక ముగింపు క్షణంతో ముగిసిందని తెలపడానికి తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

## ప్రగతి హైస్కూల్లో గణిత దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రగతి హైస్కూల్లో సోమవారం గణిత జాతీయ దినోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు ముందుగా విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి విద్యార్థులు చేసిన విన్నతున ఆలోచనలను సృజనాత్మక ప్రతిభను ఎంతో ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా ప్రగతి హై స్కూల్ ప్రిన్సిపాల్ శకుంతల మాట్లాడుతూ గణిత శాస్త్రం విద్యార్థులకు ఎంతో ముఖ్యమని తెలియ జేశారు చదువులో గణితం అధిక మార్కులు సాధిస్తే ఆ విద్యార్థులుఎప్పుడైనా విజయం సాధిస్తారని గుర్తు చేశారు గణితంలో ప్రతి విద్యార్థిని ఆలోచింప చేసే విధంగా శాస్త్రీయం ఉంటుందన్నారు ఆలోచన విధానాన్ని మెరుగుపరుస్తూ శక్తివంతమైన సాధన గణితం అని కొనియాడారు గణితంలో రామ జన్ సేవల్ని కొనియాడలేమని అన్నారు ప్రగతి హై స్కూల్ లో ఉపాధ్యాయులకు సెలవులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు విద్యార్థులు చూపిన గణిత శాస్త్రం ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు రామారావు, మురళీకృష్ణ, శ్రీధర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**వెలుగోడు, డిసెంబరు22, ప్రభాతవార్త** వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జ ప్రధా నోపాధ్యాయుడు సయ్యద్ మొయినుద్దీన్ అయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. అయన మాట్లాడుతూ జాతీయ గణిత దినోత్సవాన్ని గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును పురస్కరించుకొని జరుపుకుంటారన్నారు. గణిత శాస్త్రం యందు చేసిన సేవల గుర్తింపుగా 2012 భారతప్రభుత్వం ప్రకటించిందన్నారు. గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని, దైనందిన సమస్యలను పరిష్కరానికి గణితం ఎంతగానో ఉపయోగవ దుతుందన్నారు. ఉపాధ్యాయులు వేణుగోపాల్, సుబ్రహ్మణ్యం, శేషాయన శర్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ సంబరాలు



**ఆదోనిటౌన్, డిసెంబరు 22, ప్రభాతవార్త;** ప్రతిఒక్క విద్యార్థి గణితంలో పట్టు సాధించి రాణించాలని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎస్.ఫయాజుద్దీన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల హెచ్ఎం మాట్లా డుతూ గణిత మేధావతి శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ చేసిన సేవల గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు వి.రమేష్‌నాయుడు, మల్లికార్జున, నాగేష్, వెంకటేష్, ప్రతాప్‌రెడ్డి, రాజేశ్వరి, శ్రీదేవి, సుశీలమ్మ, నరసమ్మ, శాలిని, అర్షియా, ఇందిరా ప్రియాంక, ఆమని పాల్గొన్నారు.

## టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిని కలిసిన..



**మంత్రాలయం, డిసెంబరు 22, ప్రభాతవార్త;** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను హైదరాబాద్‌లోని నివాసంలో సోమవారం మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి కలిశారు. పలు సమస్యలపై మంత్రికి వివ రించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆధునిక బస్టాండు నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, 2009లో వరదల ముంపు పరిస్థితులను గుర్తు చేస్తూ భవిష్యత్ ప్రమాదాలను నివారించేందుకు ఫ్లేడ్ వాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. స్వయంభూగా వెలిసిన ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని విన్నవించారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, పులికనుమ ప్రాజెక్టు వాటర్ గ్రిడ్ ఏర్పాటు, ఆర్డీఎస్ పనులు చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని, సాగునీటి భద్రత కోసం కోసిగి-పెద్దకడబూరు మండలాల్లో ఆనకట్టలు ఏర్పాటు చేసి రైతులకు నీరు అందించాలని కోరారు. కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సానుకూలంగా స్పందిస్తూ హామీ ఇచ్చారని టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి తెలిపారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పు తగదు



**హొళగుంద, డిసెంబరు 22, ప్రభాతవార్త;** కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేయడం తగదని సీపీఐ, సీపీఎం, వైసీపీ మండల కార్యదర్శులు మారెప్ప, వెంకటేష్, షపీవుల్లా అన్నారు. సోమవారం కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా వారు హొళగుందలో వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (వీబీజీరాంజీ) పేరుతో ఉపాధి హామీ పథకానికి రాంరాం పలకాలని మోడీ ప్రభుత్వం చూస్తోంద న్నారు. గతంలో ఉన్న కేంద్ర, రాష్ట్రాల వాటాలను కూడా కుదించే ప్రయత్నం చేస్తోంద న్నారు. ఇప్పటికైనా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ నిజాముద్దీన్‌కు వినతి పత్రం అందించారు. సీఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు, వైసీపీ నాయకులు పల్లె ఈరన్న, రామకృష్ణ, సిద్దప్ప, నాగరకన్వి వెంకటేష్, సీపీఐ నాయకులు హసేన్‌బాషా, రైతు సంఘం మండలాధ్యక్షుడు రవి పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా అధ్యక్షురాలిని కలిసిన టీడీపీ నాయకులు



**హొళగుంద, డిసెంబరు 22, ప్రభాతవార్త;** టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన గుడిసె కృష్ణమ్మను సోమవారం టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షులు ముల్లా మోయిన్, మంల కో కన్వీనర్ కె.జాకీర్, టీడీపీ మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి బి.అబ్దుల్ రహామాన్ కలిశారు. ఆదోనిలో అధ్యక్షురాలి నివాసంలో కలిసి సన్మానించారు. వారు ఆట్లాడుతూ నిరంతరం అంకితబావం, ప్రజాసేవ పట్ల నిబద్ధత, నాయకత్వ సామర్థ్యాన్ని గుర్తించి పార్టీ అధిష్టానం టీడీపీ జిల్లా అధ్యక్షురాలిగా గుడిసె కృష్ణమ్మను నియమించడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షురాలి హయాంలో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ జిల్లా అధ్యక్షులుగా గుడిసె కృష్ణమ్మ ఎంపిక పట్ల హర్షం



**దేవనకొండ, డిసెంబరు 22, ప్రభాతవార్త;** టీడీపీ జిల్లా అధ్యక్షులుగా గుడిసె కృష్ణమ్మను నియమించడం పట్ల దేవనకొండ మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాణసంచా పేలుస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప, రామారావునాయుడు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చంద్రబాబుతోనే సాధ్యమయ్యిం దన్నారు. కర్నూలు టీడీపీ అధ్యక్షులుగా బీసీ వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన గుడిసె కృష్ణమ్మకు ఇవ్వడం పట్ల బీసీల పార్టీగా చంద్రబాబు నిరూపించు కున్నాడన్నారు. ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లెపల్లి రంగడు, టీడీపీ నాయకులు మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, శాంతికుమార్, గిడ్డయ్యగౌడ్, చిన్నవెంకప్ప, రాజుగోపల్‌గౌడ్, దస్తగిరి, తిమ్మప్ప, శ్రీనివాసులు, రాజు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన 167కే జాతీయ రహదారి పనులు



**కొత్తపల్లె, డిసెంబరు 22, ప్రభాతవార్త:** కొత్తపల్లె మండలం ఎం లింగాపురం సమీపంలో 167కే జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆత్మకూరు, ఎం లింగాపురం సమీపంలో పనులు జరుగుతున్నట్లు రహదారి పనుల సిబ్బంది పేరొ ్కన్నారు. ఈరహదారి నిర్మాణం పూర్తి అయితే రెండు తెలుగు రా ష్ట్రాల మధ్య సంబంధాలు పెరుగుతాయని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్మశానాన్నీ.. వదలరా..!?

: అధికారుల అండతోనే ఆక్రమణ జరిగిందా.?
: 2 ఎకరాల 87 సెంట్లు శ్మశాన స్థలం కబ్జా
: సీనియర్ నేత అండదండలతో చోటా నేతలు స్థలం కబ్జా..?
: బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా.. బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు క్రైం డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మనిషి ఎంత సంపాదించినా చివరకు మిగిలేది ఆరుడుగుల స్థలమే. ధనికుడైనా.. నిరుపేదైనా చివరి మజిలిలో అక్కడికి చేరాల్సిందే. అదే శ్మశానం. ఆ శ్మశానాలను కూడా కొందరు వదలడం లేదు. రియల్ ఎస్టేట్ మాయాలోకంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. అది ప్రభుత్వ భూమినా.. శ్మశానమా..అని చూడడం లేదు. ఖాళీగా కనిపిస్తే చాలు కంచె వేస్తేస్తున్నారు. అక్రమ కట్టడాలు చేపడుతున్నారు. రెవిన్యూ అధికారులు కూడా వారికే అండగా నిలుస్తున్నారు. అడ్డుకోవాల్సి న రెవిన్యూ యంత్రాంగం చోద్యం చూస్తున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం లో అదే జరుగుతోంది. దాదాపుగా రూ.కోటికి పైగా విలువైన శ్మశాన స్థలాన్ని ధన బలం, రాజకీయ బలం కలిగిన కొంతమంది వ్యక్తులు విశ్వబ్రాహ్మణ సేవా సంఘం, దేవాంగ దైవాచార సంఘం కులస్థులకు శ్మశానము కోరకు కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. దీంతో ఆ స్థలాన్ని కాపాడాలని కోరుతూ బాధితులు బుట్టా ఫౌండేషన్ అధినేత నీలకంఠ ను ఆశ్రయించారు. దీంతో బాధితులకు అండగా ఉండి మీ సమస్య పరిష్కారం కోసం పోరాటం చేస్తానని వైసీపీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మిగనూరు పట్టణం ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 171 (1), 171(2) లో అటకర్ , కంసాలి, ఆచారి కులస్థులకు పంచాయతీ బోర్డు శ్మశాన వాటికలుగా కేటాయించగా, బ్రాహ్మణులకు దేవాంగ దైవాచార సంఘానికి కొన్ని సెంట్లు ఇచ్చి మిగిలిన 2 ఎకరాల 87 సెంట్లు స్థలాన్ని మృతదహనానికి వాడుకునేందుకు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే కొంతమంది రాజకీయ చోటా నాయకులు సీనియర్ నేత పలుకుబడితో రెవిన్యూ అధికారులను గుపెట్లో పెట్టుకుని ఆన్‌లైన్ రికార్డులు మార్చేసి దొంగ రిజిస్ట్రేషన్ సృష్టించి టౌన్ బ్యాంక్ అధికారుల సహకారంతో శ్మశాన భూమిని తనఖా పెట్టి రూ.5 లక్షల లోన్ మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆ స్థలంలో రెండు బండలు పాతి,



మున్సిపల్ కమిషనర్ అనుమతి లేకుండా ప్లాట్ లు వేసి అమ్ముతూ శవాలు శ్మశానంలోకి వెళ్లకుండా రోడ్లు వేసి అక్రమ నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ఈ సంఘటన పై బుట్టా ఫౌండేషన్ అధినేత నీలకంఠ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ అక్రమాలకు సహకరించిన అప్పటి తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్, టౌన్ బ్యాంక్ సెక్రటరీలపై క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, భూ కబ్జా దారులు, అధికార దుర్వినియోగ కారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి అన్యాయాలు జరగకుండా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు జాగ్రత్త పడాలని, బాధిత కులస్థులకు, శ్మశాన వాడుకలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని బుట్టా రేణుక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మెన్, నియోజకవర్గ యువజన విభాగపు అధ్యక్షులు డి. నజీర్ అహ్మద్, నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి.. కరెంటోళ్ల జనబాట

: ప్రతి మంగళ, శుక్రవారాల్లో క్షేత్రస్థాయి పరిష్కారం
: ప్రమాదకర లైన్లు, వాలిపోయిన స్తంభాల సవరణకు ప్రత్యేక చర్యలు



**కర్నూలు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** జిల్లాలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించేందుకు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో "కరెంటోళ్ల జనబాట" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.సిరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఏపీ ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "కరెంటోళ్ల జనబాట" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం, శుక్రవారం రోజుల్లో విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్దేశిత గ్రామాలు, పట్టణ వార్డులను సందర్శించి అక్కడి విద్యుత్ సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 11 కెవి, ఎల్టీ, వ్యవసాయ విద్యుత్ లైన్లను పరిశీలించి కిందకు వ్రేలాడే తీగలను సరిచేయాలని, వాలిపోయిన లేదా ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి మార్పు చేయాలని సూచించారు. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దిమ్మెల ఎత్తును పెంచడం లేదా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పరిసరాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలు, స్మార్ట్ మీటర్లపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, ఎస్.ఈ. ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్‌లో కాటాలపై.. ఆకస్మిక తనిఖీ



**కర్నూలు అర్బన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :** కర్నూలు మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఆర్. జయలక్ష్మి పర్యవేక్షక సిబ్బందితో కలిసి మార్కెట్ యార్డ్‌లోని కాటాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాటాలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అన్న విషయంపై ఆమె పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కాటాలు జరిగే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, కాటాల్లో ఏవైనా వ్యత్యాసాలు లేదా అక్రమాలు గమనించినట్లయితే వెంటనే మార్కెట్ యార్డ్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. రైతుల హక్కులు పరిరక్షించడమే లక్ష్యంగా అధికారులు కట్టుదిట్టంగా వ్యవహరిస్తారని తెలిపారు. అదేవిధంగా పర్యవేక్షక సిబ్బంది ప్రతిరోజూ కాటాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలతో మార్కెట్ యార్డ్‌లో పారదర్శకత పెరిగి రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

# గుడిసె కృష్ణమ్మ ను కలిసిన చిన్న తుంబలం టిడిపి నాయకులు

: శాలువా పూలమాలతో అభినందనలు..



**పెద్దకడబూరు డిసెంబర్ 22 ప్రభాతవార్త :** నూతన జిల్లా అధ్యక్షురాలు గా ఎన్నికైన గుడిసె కృష్ణమ్మను సోమవారం బసలదొడ్డి టిడిపి సీనియర్ నాయకులు ఈరన్న మండల అధ్యక్షులు జి మల్లికార్జున ఆధ్వర్యంలో చిన్న తుంబలం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప మదిరి చంద్ర హనుమంతు నరసింహులు పూజారి ఈరన్న నాగప్ప నాగరాజు అయ్యప్ప మల్లయ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల మాలలతో సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గానికి చెందిన మహిళకు జిల్లా అధ్యక్ష పదవి రావడం అభినందనీయమన్నారు వాల్మీకి వర్గానికి చెందిన మహిళకు జిల్లా అధ్యక్ష పదవి అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి యువనేత నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పనులు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ వేడుకలకు బిసి రాజారెడ్డికి ఆహ్వానం



**బనగానపల్లె డిసెంబర్ 22 ప్రభాతవార్త :** పట్టణం లోని కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న మదర్ థెరిస్సా చర్చి నందు జరిగే క్రిస్మస్ వేడుకలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిని ఆహ్వానించారు. క్రిస్మస్ పండగ సందర్భంగా ఈనెల 24వ తేదీ రాత్రి మదర్ థెరిస్సా చర్చి నందు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు చర్చి ఫాదర్ సూరి పోగుల ప్రకాష్ తెలిపారు. ఈ మేరకు ఈ వేడుకల్లో పాల్గొనాలని వారు బిసి రాజారెడ్డిని కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముందస్తుగా క్రిస్మస్ కేక్ ను కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్ సూరి పోగుల ప్రకాశ్, సిస్టర్స్, సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి అర్జీల నమోదు తప్పనిసరి

: ఇళ్ల నిర్మాణాలు, తాగునీటి చర్యల్లో వేగం పెంచాలి

**కర్నూలు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** పిజిఆర్ఎస్‌కు సంబంధించి మండల స్థాయిలో వచ్చిన ప్రతి అర్జీని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తహసీల్దార్లు, ఎంపిడిఓలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పిజిఆర్ఎస్, హౌసింగ్, తాగునీరు తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. గత వారం మండల స్థాయిలో అర్జీల నమోదు తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, మండలాల్లో పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్జీదారుడికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి 19 నాటికి జిల్లా వ్యాప్తంగా 14 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనులు జరగడం లేదని పేర్కొన్నారు. వారపు లక్ష్యాలతో స్పష్టమైన యాక్షన్ ప్లాన్ రూపొందించి అమలు చేయాలని, లింటిల్ మరియు రూఫ్ లెవెల్ దశలో ఉన్న ఇళ్లను నెలలోపు రూఫ్ కాస్ట్ దశకు తీసుకురావాలని ఆదేశించారు. వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూ ఎస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. నీటి పథకాలు, వనరుల మరమ్మతులను వేగంగా పూర్తి చేయాలని, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను వంద శాతం నింపేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఎస్ఈకు సూచించారు. ఫీడర్ ఛానెల్ మరమ్మతులకు అవసరమైన ఎస్టిమేట్లు సమర్పించాలని తెలిపారు. హనుమాన్ ప్రాజెక్ట్‌లో భాగంగా కోతుల బెడద నివారణకు మున్సిపల్ కమిషనర్లు, డిపిఓలు అటవీ



శాఖతో సమన్వయం చేసుకుని కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. వీధి కుక్కల స్టెరిలైజేషన్ ప్రక్రియ పురోగతిపై కర్నూలు, ఆదోని, గూడూరు, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలు, పట్టణాల్లో డ్రెయిన్ల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిపిఓలు, మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రా రెడ్డి, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ భాస్కర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కార విధానంను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలస్తున్నారు..!

**నంద్యాల, డిశంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి** ప్రజాసమస్యల పరిస్కార వేదికలో వచ్చిన అర్జిలను మనము ఎలా పరిస్కరిస్తున్నామనే విషయాలపై సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా పిరశీలిస్తున్నారు. చాలా జాగ్రత్తగా పరిస్కరించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశాలు జారీ చేశారు. సోమవారము కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్ గ్రీవెన్సు హాల్లో ప్రజా సమస్యలకు సంబందించిన అర్జిలను స్వీకరించారు. తమ సమస్యలను తెలుపడానాకి జిల్లా నలుమూలల నుండి ప్రజలు రావడముతో జరిగింది. ఈకార్యక్రమంలో జేసి కార్తిక్ డిఅర్ఓ రాంనాయక్ డిప్యుటి కలెక్టర్లు పాల్గొన్నారు. ఈసందర్బము కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతిదరఖాస్తును నిశితముగా పరిశీలించి పారదర్శకతతో అర్జీదారులు సంతృప్తి చెందేఊ విదముగా పరిస్కరించాలని సూచించారు. అర్జిదారుల



సమస్యలను పరిస్కరించే విదానమును రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా అయా జిల్లాలను సందర్శించి పర్యవేక్షణ చేయనున్న నేపద్యములో అదికారులు మరింత బాద్యతతో పని చేయాలని తెలిపారు. రీఓపన్ అమయిన దరఖాస్తులు బియాండ్ ఎస్ఎలనఏలో ఉన్న అర్జిలు విఐపి గ్రీవెన్సులను అత్యంత ప్రాదాన్యతతో పరిస్కరించాలిన అదేశంచారు. అలాగే పెండింగులో ఉన్న అడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణిత కాల పరిమితిలోగా వెంటనే క్లియర్ చేయాలని సూచించారు.

పిజిఅర్‌యస్ ద్వారా స్వీకరించి ముఖ్యమైన సమస్యలు కొలిమిగుండ్ల మండలం పెట్నికోట గ్రామానికి చెందిన కొప్పుల అసితురెడ్డి గ్రామ పొలిమేరలోని సర్వేనెంబరు 223లో ఉన్న 10.20సెంట్ల భూమిని నీటి మునక నమోదు చేయడము జరిగింది, దానికి సంబందించి పిరహార నగదు మంజూరు చేయాలని కోరుతూ అర్జి సమర్పించారు. నంద్యాల మండలం రోజా కుంట ప్రాంతానికి చెందిన కె.సిుత ఒంటరి మహిళ పించను మంజూరు చేయాలని దరాఖాస్తు చేసుకున్నారు. కొత్తపల్లె మండలం కొక్కెరంచ గ్రామానికి చెందిన యం.జయన్న ఎదురపాడు గ్రామ పొలిమేరలో ని సర్వేనెంబరు 560=2లోతనకు 4 ఎకరాల భూమిందని సదరు భూమిని పిరశీలించి అన్‌లైన్ నమోదు చేయించి పాస్ బుక్కు మంజూరు చేయాలని కోరారు. అ పిజిఅర్‌యస్‌లో 276 మంది అర్జిలు సమర్పించుకున్నారని చెప్పారు.

# ప్రజల సమస్యల పరిస్కారానికి ఏ సమయం అయినా సరే..!

**నంద్యాల,డిశంబరు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు ఏ కష్టం వచ్చిన అదుకుంటాననే నమ్మకముతో నిన్ను అత్యదిక మెజారీటతో అందలము ఎక్కించారని వారి సమస్యలు తీర్చడానికి ఏ సమయము అయినా సరే పరిస్కరిస్తానని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు,మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అన్నారు.సోమవారము తన క్యాంపు కార్యాలయం ప్రజా దర్బారు నిర్వహించారు. ఉదయం 9గంటల నుండే మద్యహ్నాము 3గంటలు దాటిన సరే విశ్రాంతి ,బోజనము అనేది లేకుండా వచ్చిన వారి సమస్యలు వింటునే దానికి తగ్గట్టు వెంటనే సంబందిత అదికారులకు పోన్ చేసి మరీ సమస్యలను వెంటనే పరిస్కారించారు. అలాగే



సమస్యకు సంబందించిన అదికారులు అందుబాటులో లేని పక్షంలో వెంటనే లటరు టైపు చేయించి వారికి పంపిస్తు సమస్యలను పరిస్కస్తున్నారు. ఒక్క సోమవారము రోజునే ఏకంగా 300మందికి పైగా ప్రజలు తమ అర్జిలను చేత పట్టుకుని ఉదయము నుండే క్యాంపు కార్యాలయం వద్ద వేచి ఉండటముతో అయన విశ్రాంతి బోజనము అనే అ రెండిటంటిని పక్కన పెట్టి వారి సమస్యలకు పరిస్కారము చూపించారు.ఈసందర్బముగా ప్రభాతవార్తప్రతినిదితో మాట్లాడుతూ ప్రజల కష్టాలను తీరుస్తానని బారీ మెజార్టితో అందము ఎక్కించారు వారి కోసం నేను క్యాంపు కార్యాలయంలో ఉన్నపుడు విశ్రాంతి, బోజనము అనే రెండు పదాలకు దూరంగ ఉండి చివరి అర్జిదారుని సమస్యను పరిస్కరించిన తర్వాతనే మిగతా వాటి వద్దకు వెళ్లుతానని చెప్పారు.

# చటం పరిదిలోనే దరఖాస్తుదారులకు న్యాయం చేస్తాం

**నంద్యాల, డిశంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి :** ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జినీ స్వీకరించి చట్టము పరిదిలో విచారన చేసి నిజమైనదిగా తేలితే న్యాయం చేస్తామని జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ చెప్పారు. సోమవారము నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రము వద్ద ఉన్న యస్‌పి కార్యాలయం ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రము నిర్వహించారు. ఇందులో94 మంది తమ న్యాయం చేయాలిన అర్జిలు సమర్పించారు. అసందర్బముగా యస్‌పి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జిలను పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చట్ట పరిదిలో ఉంటేనే దానికి న్యాయం చేస్తామన్నారు. నేడు వచ్చిన 94 దరఖాస్తుల్లో అదికముగా సివిల్ పంచాయతీలు, కుటుంబ కలమాలు,తగాదాలు ఉన్నాయన్నారు. అందులో బాగంగా రెండు సెంట్లు స్థలం రిజఇస్టేషన్



చేయిస్తామని వెంకటేశ్వర్లు ,అశోక్ రమణయ్యలు 350000నగదు తీసుకుని స్థలంరిజిస్టేషన్ చేయకుండ్గ డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నార్ని నాకు న్యాయం చేయాలిని నంద్యాల పట్టణం సాయిబాబా నగరుకు చెందిన లక్ష్మిదేవి యస్‌పికి మొరపెట్టుకున్నారు.పొన్నాపురము గ్రామానికి చెందిన పసుపుల రూపేంద్ర నీరజాక్షి నుండి 2024లో 3.952 స్థలం కొనుగోలు చేయడము జరిగింఇ,. సదరు స్థలిన్ని కొద్ది రోజుల క్రితము శుభ్రం చేసుకున్నందుకు వెళ్లగారూపేంద్ర నీరజాక్షి మరికొందరు వచ్చి అదనమగా డబ్బులు చెల్లిస్తేనే స్థలం లోకి రానిస్తాం అని అటంకం కలుచేసా భయబ్రాంతులకు గురి చేస్తున్నారని న్యాయం చేయలన్నారు. నేను వ్యవసాయం చేస్తు జీవనము సాగిస్తున్నారు నా వద్ద జిల్లెల గ్రామానికి చెందిన మద్దిలేటి అనే వ్యక్తి సుమారు 40రోజుల క్రితము పాలు ఇచ్చే ఒక బర్రెను కొగోలు చేసి తీసుకుని వెళ్లాడు ఇంత వరకుడబ్బులు ఇవ్వలేదు.డబ్బులు అడిగితే దౌర్జన్యము చేస్తున్నారు న్యాయం చేయించాలని కోరారు.

# కార్పొరేట్లకు సామాజిక బాధ్యత ఉండాలి

– జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి

**కర్నూలు, డిసెంబర్ 13 ప్రభాతవార్త లీగల్ :** కార్పొరేట్ల సంస్థలు తమ లాభాలలో కొంత భాగాన్ని సమాజం, పర్యావరణ పరిరక్షణకు, సమాజ ఆర్థిక అభివృద్ధి కోసం కేటాయించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. సోమవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి సూచనల మేరకు ఆయన సోమవారం న్యాయ సేవ సదన్ కర్నూలు, నందు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని కార్పొరేట్ ఆర్గనైజేషన్ అధికారులు, ఇండస్ట్రీ అండ్ ఫ్యాక్టరీ యజమానులు, బ్యాంకర్స్, లయన్స్ క్లబ్ వారు, దాతలతో "కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత ఫండ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో కంపెనీల చట్టం 2013 ప్రకారం విద్యా, ఆరోగ్యం, పేదరిక నిర్మూలన, లింగ సమానత్వం వంటి రంగాలలో సామాజిక కార్యక్రమాలకు నిధులు సమకూర్చడం అని తెలిపారు. లీగల్ సర్వీసెస్ సంస్థ చేసే సేవా కార్యక్రమాలలో విభిన్న



ప్రతిభావంతులకు, మానసిక వికలాంగులకు మరియు పేద పిల్లల సహాయార్థం వారికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు మీ వంతు సహాయం చేయాలనీ కోరారు. వికలాంగుల కోసం వీల్ చైర్లు మరియు చెవిటి పిల్లల కోసం చెవిటి మిషనులను సరఫరా చేయవలసిందిగా కోరారు. సేవా కార్యక్రమాలకు తమకు వీలైనంత ఆర్థిక సహాయం అందిస్తా మని కార్పొరేట్ అధికారులు తెలిపారు. ఈ సదస్సులో ఆల్కలీస్ గ్రూప్ ఆఫ్ కంపెనీ మేనేజర్లు, ఇండియన్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్, కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్స్, సిమెంట్ ఫ్యాక్టరీ అధికారులు, లయన్స్ క్లబ్ అధికారులు పాల్గొన్నారు.

# పత్తికొండ ఎస్సైగా.. విజయ్ కుమార్

**పత్తికొండ రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త,**



సోమవారం ఉదయం పత్తికొండ ఎస్సైగా ఆర్ విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన 2020 బ్యాచ్ కి చెందిన చెందినవారు.ఈయన మద్దికేర పోలీస్ స్టేషన్ విధులు నిర్వహించి ప్రస్తుతం జరిగిన బదిలీల్లో పత్తికొండ పోలీస్ స్టేషన్ కు బదిలీ నిమిత్తం వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ పరిధిలో ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడిపితే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలు దీనికి సహకరించాలన్నారు. పేకాట, మట్కా వంటి అసాంఘిక కార్య కార్యకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్ప ఉన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, డిసెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధిః** బాల్య వివాహాలు సమాజానికి శాపమని, ఇవి పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టెప్రమాదం ఉందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ కారిడార్‌లో ప్రజావినతుల స్వీకరణకు ముందు జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనపై వందరోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లాకలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు. ఈసందర భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, సామాజిక అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటాయన్నారు. చట్టప్రకారం 18 ఏళ్ళలోపు బాలికలకు, 21 ఏళ్ళలోపు బాలులకు వివాహం చేయడం నేరమని స్పష్టం చేశారు. బాల్యవివాహాల నివారణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు స్వచ్ఛంద సంస్థలు కీలకపాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. పిల్లల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బాల్యవివాహాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరు బాధ్యతగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# విద్యార్థి శశిధర్‌కు ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ప్రశంస



**రుద్రవరం, డిసెంబరు 22, ప్రభాతవార్తః** రుద్రవరం ఆదర్శ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థి శశిధర్ రాష్ట్రస్థాయి సైన్స్ ప్రాజెక్టు పోటీలకు ఎంపికైన సందర్భంగా సోమవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ శశిధర్‌ను తమ నివాసంలో శాలువతో సన్మానించి అభినందనలు తెలిపి కొంత నగదు బహుమతి పారితోషికంగా అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నోపోటీల్లో పాల్గొని విజయం సాధించాలని నీకు మా నుండి మరియు టీడీపీ పార్టీ నుండి ఎల్లవేళల తమవంతు సహాయ సహకారాలుంటాయని జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని విద్యార్థికి భరోసా ఇచ్చారు. టీడీపీ మండల నాయకులు అల్లడి చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యాయ బృందం లలిత, దివాకర్, తండ్రి బాలనరసయ్య ఉన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు ఒకవరం లాంటిది

– టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి



**నంద్యాల, డిసెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధిః** సీఎం సహాయనిధి పేదలకు ఒకవరం లాంటిందని టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. సోమవారం పాణ్యం నియోజకవర్గానికి చెందిన 75 మంది లబ్దిదారులకు రూ.40,46,836ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పంపిణి చేశారు. ఈసందర భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రసంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని సీఎం సహాయ నిధి పేదలకు ఒకవరం లాటిందన్నారు. ఈకార్య క్రమంలో టీడీపీ నాయకులు, సీఎం సహాయనిధి లబ్దిదారులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం

; ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**గడివేముల, డిసెంబరు 22, ప్రభాతవార్త;** పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.30 వేలు విలువైన చెక్కును ఎమ్మెల్యే చేతులమీదుగా తిరుపాడు టీడీపీ నాయకుడు బీసీఎల్ మంలాధ్యక్షులు సి.గిరిబాబు ఆధ్వర్యంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.